


తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చురగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డిస్క్, జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజీనేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్ ఫ్రం హోమ్ కల్పించబడును.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ శుక్రవారం 20, జూన్ 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# మౌనంగా ఉండటమే భారత్ నయా వ్యూహం



- ఇక్కడ మిత్రుడి మిత్రుడే శత్రువే
- దేశ ప్రయోజనాలే ఇప్పుడు కీలకం
- గతంలో గల్ఫ్ యుద్ధం ఒక అనుభవం
- ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ముదిరిన వివాదాలు
- జోక్యం చేసుకుంటున్న అమెరికా, రష్యా

మధ్య ప్రాచ్యంలో రగిలిన మారణ హోమంతో ప్రపంచం దద్దరిల్లిపోతోంది. ఇరుగు పొరుగు దేశాల ఘర్షణకు మద్దతు, వ్యతిరేకతలతో ప్రపంచ దేశాలు భిన్న ధ్రువాలుగా అవతరిస్తుంటే.. వర్ధమాన దేశాలు ప్రశాంతతను కోరుకొంటున్నాయి. ఆధిపత్యం కోసం అగ్రరాజ్యాలు పొరుగు దేశాల మధ్య ఆజ్యం పోస్తున్న తరుణంలో.. ప్రశాంత జీవనానికి కట్టుబడిన భారతదేశం ఆలోచన, వ్యూహం, విధి విధానాలపై యావత్ దేశ ప్రజలు తర్జన భర్జన పడుతున్నారు. తాజాగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం అనివార్యమవు తున్న స్థితిలో.. మనం ఏ పక్షం? ఆ గట్టున ఉంటావా? నాగన్న.. ఈ గట్టున ఉంటావా? అని దేశాధినేత నరేంద్ర మోదీని ప్రశ్నించేవారున్నారు. కానీ, దేశ ప్రయోజనార్థం భారత్ ఏ పక్షం ఉంటుంది? యుద్ధమా? శాంతా? ఇందుకు ఏ నిర్ణయాలు తీసుకుంటుందనేది అర్థంకాని పరిస్థితి నెలకొంది..

ఎడిటర్ డా॥అనిల్ కుమార్



## మాటల మంత్రికుడు కేసీఆర్

- దత్తత గ్రామాన్ని అభివృద్ధి చేయని అసమర్థత పాలన
- వాసలమర్రిని ఆగం చేసి ఫామ్ హౌస్ కి రోడ్డు
- దత్తత పేరుతో ప్రజలను మోసం చేసిండు
- ప్రజా ప్రభుత్వం గ్రామాన్ని అభివృద్ధి చేస్తుంది
- 227 మంది కి ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ
- మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

అక్షర విజేత, హైదరాబాద్:

మాజీ సీఎం కేసీఆర్ వాసలమరి గ్రామాన్ని తమ స్వార్థం కొరకు ఫామ్ హౌస్ నుండి యాదాద్రి వరకు రోడ్డు నిర్మాణం కోసం గ్రామాన్ని దత్తత తీసుకొని వాసాల మరి గ్రామ ప్రజలను తీవ్ర గందరగోళం లో ముంచారాని దత్తత తీసుకొని పేద ప్రజలకు కనీసం ఒక్క ఇల్లు కూడా నిర్మించకుండా ఉండడం కేసీఆర్ అసమర్థత పాలనకు నిదర్శనం అని రాష్ట్ర గృహ నిర్మాణ,రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలంలోని మాజీ సీఎం కేసీఆర్ దత్తత గ్రామం వాసాలమర్రి లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ హనుమంతు రావు తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 227 మందికి ఇందిరమ్మ ఇండ్ల పట్టాలని పంపిణీ చేశారు. ముందుగా మంత్రి పొంగులేటికి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు .జ్యోతి ప్రజ్వాలన వెలిగించి జాతీయగీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ

# మహిళా సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యం



- మహిళలు ఆర్థిక స్వావలంబన చెందాలి.
- జగ్గన్నపేట గ్రామంలో కుట్టుమిషన్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో కుట్టు మిషన్లు, ధ్రువపత్రాల పంపిణీ.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

అక్షర విజేత ములుగు ప్రతినిధి:

మహిళా సంఘాలను బలోపేతం చేసి వారికి ఆర్థిక స్వావలంబన చేకూర్చడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం ములుగు జిల్లాలో ని జగ్గన్నపేట గ్రామం ఆశ్రమ జూనియర్ కళాశాల ప్రాంగణం లో కుట్టు మిషన్ ఉచిత శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్, ధ్రువపత్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలసి పంపిణీ చేశారు.



## రంగంలోకి దిగిన డూమ్స్‌డే నైట్‌వాచ్ విమానం

- అమెరికా అధ్యక్షుడి అత్యవసర ప్రయాణం కోసం వినియోగం
- అణుబాంబు దాడిని సైతం తట్టుకోవడమే ఈ ఫ్లైట్ ప్రత్యేకం
- వాషింగ్టన్ డిసి విమానాశ్రయంలో ల్యాండింగ్

అక్షర విజేత,వాషింగ్టన్

వాషింగ్టన్ డిసి – ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య, యూఎస్ ప్రెసిడెన్షియల్ “డూమ్స్‌డే “నైట్‌వాచ్ విమానం ” వాషింగ్టన్ డిసి సమీపంలోని జాయింట్ బేస్ ఆండ్రూస్‌లో ల్యాండ్ అయింది. అణు యుద్ధం లేదా ప్రపంచ అత్యవసర పరిస్థితి ఏర్పడే అవకాశం ఉన్నప్పుడు ఈ విమానాన్ని సాధారణంగా అమెరికా అధ్యక్షుడు , అగ్ర సైనిక నాయకత్వం ఉపయోగిస్తారు. డూమ్స్ డే నైట్‌వాచ్ విమానం అధునాతన కమ్యూనికేషన్ గేర్‌ను కలిగి ఉంది. ఇది ఆకాశంలో ఇంధనం నింపుకుంటుంది.

## మహిళా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



- రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు
- మహిళా పక్షపాతి కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య.

## యాదవులకు మున్నూరు కాపులకు ఎంబీసీలకు మంత్రి పదవులు ఇవ్వకుంటే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతాం



# మౌనంగా ఉండటమే భారత్ నయా వ్యూహం

**శత్రువు శత్రువుల వ్యూహాలు..**

గత వారం ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడి చేసినప్పుడు, ఎవరో ఒకరి పక్షాన నిలబడాలి. ఈ ఘర్షణ ఎటు దారి తీస్తుంది? ఏదోక దేశం పక్షం మద్దతు పలకటం భారత్‌కు అంత సులువైన విషయం కాదు. కానీ, దాదాపు నెలరోజుల కిందట, పాకిస్తాన్‌లోని కొన్ని ప్రాంతాలపై దాడి చేసినప్పుడు భారత్‌కు ఇజ్రాయెల్ బహిరంగంగానే మద్దతు ఇచ్చింది. అసలు భారత్ దాడిని ఇజ్రాయెల్ ఎందుకు సమర్థించింది. ఎందుకంటే, ఇజ్రాయెల్‌ను ఒక దేశంగా పాకిస్తాన్ ఇంకా అంగీకరించలేదు. మరోవైపు సరిహద్దు దేశం ఇరాన్‌తో పాకిస్థాన్‌కు అనుబంధం ఉంది. ఈ క్రమంలోనే ఇరాన్‌పై వ్యతిరేకతతో భారత్ చర్యలకు ఇజ్రాయెల్ మద్దతు తెలిపింది. కానీ, పాకిస్థాన్‌కు అమెరికాతో అనుబంధం తీరనిది. ఈ స్థితిలో ఇరాన్‌తోనూ పాకిస్థాన్‌ది వీడలేని బంధం. ఇక భారత్ విషయానికి వస్తే.. అమెరికాతో అనుబంధాన్ని తెంచుకోలేని స్థితికి చేరింది. అమెరికా ఎవరికి సఫోర్ట్ చేస్తే.. అదే మాట మాట్లాడాలి. వాస్తవానికి భారత్ ఇరాన్‌ను వ్యతిరేకించాలి. కానీ.. ఇరాన్‌తోనూ భారత్‌కు సత్సంబంధాలు ఉన్నాయి. అంటే అమెరికాకు వ్యతిరేక దేశం, పాకిస్థాన్ మిత్రదేశం ఇరాన్.. భారత్‌కూ మిత్రదేశమే. ఇరాన్‌కు బద్ధ శత్రువు ఇజ్రాయెల్ కూడా ఇండియాకు మిత్రపక్షమే. ఇలాంటి అనుబంధాల నేపథ్యంలో భారత్ తక్షణమే ఏ నిర్ణయం తీసుకోలేకపోతుందనేది వాస్తవం. అందుకే మధ్యేయ మార్గాన్ని మహాయుధంగా భారత్ భావిస్తోంది.

**ఆచీ తూచీ అడుగులు..**

ఇజ్రాయెల్ విషయంలో భారత్ మరింత ఉదారంగా ఉంది. గత వారం రోజుల్లో జరిగిన ఘటనలు పరిశీలిస్తే ఇజ్రాయెల్ వైపు భారతదేశం ఎక్కువగా మొగ్గు చూపినట్టు అర్థమవుతోంది. ఉదాహరణకు, గాజాలో తక్షణ కాల్పుల విరమణకు



ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ జూన్ 12న ఓటింగ్ నిర్వహించింది. 149 దేశాలు కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేశాయి. 12 దేశాలు కాల్పుల విరమణకు వ్యతిరేకంగా ఓటు వేశాయి. 19 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. ఈ 19 దేశాలలో భారత్ కూడా ఒకటి. ఈ 19 దేశాలను పరిశీలిస్తే, భారత్ మినహా పనామా, దక్షిణ సూడాన్, టోగో, మలావి వంటి ఇతర దేశాలకు ప్రపంచ రాజకీయాల్లో పెద్దగా ప్రాముఖ్యత లేదు. కాల్పుల విరమణకు వ్యతిరేకంగా ఓటు వేసిన 12 దేశాల్లో అమెరికా కూడా ఉంది. కానీ ఫిజి, పపువా న్యూ గినియా, టోంగా వంటి మిగిలిన 11 దేశాలు అంతర్జాతీయ వేదికలపై పెద్దగా ప్రభావం చూపలేవు. అయితే, కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేసిన 149 దేశాలలో, దాదాపు అన్ని ముఖ్యమైన దేశాలు ఉన్నాయి. చైనా, జపాన్ నుంచి యూరప్ వరకు మొత్తం ఇందులో ఉన్నాయి. కానీ, భారత్ ఈ ముఖ్యమైన దేశాల్లో లేదు. అయితే, భారత్ సభ్యుడిగా ఉన్న ప్రపంచ సంస్థల్లో ఇజ్రాయెల్ విషయానికి వస్తే, భారత్ భిన్నంగా వ్యవహరిస్తోంది.

**ఇజ్రాయోల్ వైపే మొగ్గు**

షాంఘై సహకార సంస్థ (షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్) ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని ఖండిస్తూ జూన్ 14న ఒక ప్రకటన విడుదల చేసింది. భారత్ కూడా ఎస్‌సీఓలో సభ్యదేశంగా ఉంది. కానీ, ఎస్‌సీఓ ప్రకటనలో భారత్ భాగం కాదని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ అదే రోజు ఒక ప్రకటన విడుదల చేసింది. మరోవైపు, భారత్‌కు బ్రిక్స్‌లో సభ్యత్వం ఉంది. దాదాపు అన్ని బ్రిక్స్ దేశాలు ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని ఖండించాయి. కానీ, భారత్ తటస్థంగా ఉంది. యూఎన్‌జీఏలో కూడా, దాదాపు అన్ని బ్రిక్స్ సభ్యదేశాలు గాజాలో తక్షణ కాల్పుల విరమణకు అనుకూలంగా ఓటు వేశాయి. ఆ ఓటింగ్‌కు దూరంగా ఉన్న బ్రిక్స్ సభ్య దేశాలు భారత్, ఇథియోపియా. క్వాడ్‌ను చైనా వ్యతిరేక సమూహంగా చూస్తారు. ఇందులో జపాన్, భారత్, ఆస్ట్రేలియా, అమెరికా ఉన్నాయి. ఇందులో కూడా, జపాన్, ఆస్ట్రేలియా యూఎన్‌జీఏలో కాల్పుల విరమణకు మద్దతుగా ఓటు వేశాయి. ఇలాంటి పరిస్థితుల్లో, భారత్ వైఖరిపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**భారత్ మౌనానికి అర్థమేంటి?**

సంక్షోభ సమయాల్లో మౌనం నుంచి లాభాలే కాదు అనేక అర్థాలు తీసుకోవచ్చు. మోదీ నాయకత్వంలో దౌత్యపరంగా భారత్‌పై విశ్వాసం పెరిగింది. ఈ నిర్ణయం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. భారత్ సంప్రదాయికంగా పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, గల్ఫ్ అరబ్ దేశాలు, ఇరాన్ మధ్య సమతుల్య వైఖరిని కొనసాగిస్తోంది. ఇది అందరితోనూ సమానంగా అని కాదు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో చర్చల తర్వాత ప్రధాని మోదీ చెప్పిన దానిని బట్టి చూస్తే.. ఇజ్రాయెల్‌కు స్పష్టమైన మద్దతు ఇవ్వలేదు. అలా అని ఇజ్రాయెల్ దాడిని ఖండించనూలేదు. రష్యాతో భారత్‌కు చారిత్రక స్నేహం ఉంది. కానీ, అది రష్యా ఇజ్రాయెల్‌ను బహిరంగంగా విమర్శిస్తోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిని రష్యా విదేశాంగ మంత్రి ఖండించారు. ఉద్రిక్తతలను తగ్గించేందుకు సాయం అందిస్తామని చెప్పారు.

**ఇరాన్‌కు బ్రిక్స్, ఎస్‌సీఓలో సభ్యత్వం..**

ఇరాన్‌తో స్నేహాన్ని తార్కిక ముగింపునకు తీసుకెళ్లడానికి భారత్ చాలా కాలంగా సంకోచిస్తోంది. 1991లో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తర్వాత సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైనప్పుడు, ప్రపంచం కొత్త మలుపు తీసుకుంది. అమెరికాతో భారత్ సంబంధాలు బలోపేతం కావడం కూడా భారత్‌ను ఇరాన్‌కు దగ్గర కాకుండా నిరోధించాయి. 1990లో భారతదేశ ఆర్థిక సంక్షోభానికి అంతర్జాతీయంగా కొన్ని కారణాలు ఉన్నాయి. 1990లో ప్రారంభమైన గల్ఫ్ యుద్ధం భారత్‌పై ప్రత్యక్షంగా ప్రభావం చూపింది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగాయి. ఆ ప్రభావం భారత్‌పై పడింది. చమురు ధరల పెరుగుదల, దిగుమతుల పరిమాణం పెరగడంతో 1990-91లో పెట్రోలియం దిగుమతి బిల్లు 200 కోట్ల డాలర్ల నుంచి 570 కోట్ల డాలర్లకు పెరిగింది. ఈ స్థితిలో మిత్రభేదం, మిత్ర లాభం పరిణామాలు బేరీజు వేసుకునే భారత్ మౌన ముని దీక్ష పట్టిందని విశ్లేషకుల అంచనా.

# రంగంలోకి దిగిన డూమ్స్‌డే నైట్‌వాచ్ విమానం

ఇది అణు దాడి లేదా ఏ రకమైన విద్యుదయస్కాంత దాడి ద్వారా ప్రభావితం కాదు. "నైట్‌వాచ్" అధికారికంగా నేషనల్ ఎయిర్‌బోర్న్ ఆపరేషన్స్ సెంటర్ అని పిలుస్తారు. అణు విస్ఫోటనాలు, విద్యుదయస్కాంత పల్స్ వంటి ముప్పులను తట్టుకునేలా రూపొందించారు. ఈ విమానాన్ని తొలిసారి సెప్టెంబర్ 11, 2001 ఉగ్రవాద దాడుల సమయంలో ఉపయోగించారు. అప్పటి నుంచి అత్యంత సున్నితమైన పరిస్థితులలో మాత్రమే యాక్టివ్ చేస్తున్నారు. ఈ విమానం ఎందుకు బయలుదేరిందనే దానిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విమానంలో ఉన్నారా లేదా అనేది కూడా స్పష్టంగా తెలియకపోయినా, వర్జీనియా మీదుగా వాషింగ్టన్ డిసికి చేరుకున్న దాని టేకాఫ్ సమయం, మార్గం అమెరికా రక్షణ మౌలిక సదుపాయాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని సూచిస్తున్నాయి.

**అందుబాటులో నాలుగు విమానాలు..**

ఇరాన్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్యను తీవ్రతరం చేయడం, ఇటీవలి క్షిపణి దాడులు మధ్యప్రాచ్యం అంతటా అస్థిరతను పెంచాయి. ఈ ప్రాంతంలో ఇప్పటికే అనేక యుద్ధనౌకలు, ఎఫ్-16 యుద్ధ విమానాలు కూడా మోహరించాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా వద్ద ఉన్న నాలుగు విమానాలలో ఒకదానిని వాషింగ్టన్ డిసిలో అందుబాటులో ఉంచారు.. యుద్ధం లేదా అణు దాడి జరిగినప్పుడు, అధ్యక్షుడు, ఉన్నత సైనిక అధికారులు భూమి నుంచి సురక్షితమైన దూరం నుంచి నిర్ణయాలు తీసుకునేలా "బ్యాకప్ కమాండ్ సిస్టమ్"ను యాక్టివ్‌గా ఉంచడానికి అమెరికా చేసిన సన్నాహకంగా ఈ చర్యగా ఈ విమానాన్ని రంగంలోకి దింపి ఉండవచ్చని కొందరు నిపుణులు భావిస్తున్నారు.

# మహిళా సంఘాలను బలోపేతం చేయడమే ప్రభుత్వం లక్ష్యం




ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, చాలా మంది నైపుణ్యం లేని కారణంగా ఉపాధికి దూరంగా ఉంటున్నారని, దూర ప్రాంతాలకు పనికోసం వెళ్ళి మళ్ళీ ఇంటికి వెనుతిరిగి వస్తున్నారని, ఈ పరిస్థితి దృష్టిలో పెట్టుకొని మహిళలు ఉన్నదగ్గరనే ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచనతో వారికి ఈ కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు కట్టుబడి పనిచేస్తున్నదని అన్నారు. వివిధ పాఠశాలల్లో అవసరమైన మేరకు ఏకరూప దుస్తులను మహిళా సంఘాల కు ఆర్డర్ ఇచ్చి వారి ద్వారా విధ్యార్థులకు బట్టలు కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు దాదాపు 30 కోట్ల రూపాయల లాభం వారికి చేకూర్చడం జరిగినదని తెలిపారు. భవిష్యత్తు లో రాబోయే విద్యాసంస్థలలోని పిల్లలకు కూడా మహిళా సంఘాల ద్వారానే బట్టలు కుట్టేలా వారికి ఆర్డర్ లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 15 సం.ల నుండి, 60 సం.ల లోపు వయస్సున్న మహిళలు అందరూ తప్పకుండా మహిళా సంఘాలలో చేరాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు ఆర్థిక చేయూత కొరకు ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగానే మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ లు, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అవకాశాల ను అందించడం జరుగు తుందని అన్నారు. మహిళలు ప్రభుత్వ సహకారాన్ని వినియోగించుకొని ఉన్నతంగా ఎదగాలని, తద్వారా తెలంగాణ ప్రగతి పథంలో నడిచేలా మనమంతా ముందడుగు వేద్దామని అభిలషించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని మహిళలను ఆర్థికంగా పరిపుష్టం చేసే ఉద్దేశ్యంతో మంత్రివర్యులు ప్రత్యేక చొరవతో జగ్గన్నపేట గ్రామంలో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. నైపుణ్య శిక్షణ ఇవ్వడమే కాకుండా శిక్షణతో పాటు ఉపాధి కల్పించి నప్పుడు మాత్రమే అది సార్థకం అవుతుంది. ఇలాంటి ఒక మంచి కార్యక్రమం ఇంతటితోనే ఆగిపోకుండా వివిధ కంపెనీలతో ఒప్పందం చేసుకొని ప్రతిభావంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నెలవారీ ఆదాయం కూడా చేకూరేలా చూసి ఈ కార్యక్రమాన్ని పరిపూర్ణం చేయడం జరుగుతున్నదని ఇప్పటికే 3 కంపెనీలతో మాట్లాడటం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా సంక్షేమ అధికారి తుల రవి గారు మాట్లాడుతూ జిల్లాలో మంత్రివర్యులు ధనుసరి అనసూయ సీతక్క చొరవతో జగ్గన్నపేట గ్రామంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని జిల్లా మహిళా సాధికారత కేంద్రం ములుగు ఆధ్వర్యం లో డేటా ప్రో సంస్థ శిక్షణ సహకారంతో గత నెల రోజులుగా గ్రామంలోని అర్హులైన 175 మంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ అందించడం జరిగినదని అన్నారు.జిల్లా కలెక్టర్ అనునిత్యం మమ్మల్ని వెన్నంటి నడిపి ఈ కార్యక్రమం విజయవంతం చేసేలా ప్రోత్సహించారని అన్నారు. అనంతరం డేటాప్రో సంస్థ నిర్వాహకులు రవీందర్ మాట్లాడుతూ మంత్రివర్యులు సీతక్క ప్రత్యేక చొరవతో ఇంతటి భారీ కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా మహిళా సాధికారతా కేంద్రం ములుగు నేతృత్వం లో మా డేటాప్రో సంస్థ ద్వారా విజయవంతము గా ఇట్టి కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇంతటి అవకాశం ఇచ్చినందుకు మంత్రికి, జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం లబ్దిదారులకు మొదటి విడతగా 75 కుట్టు మిషన్ లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమాధికారి తుల రవి, డి ఎస్ పి రవీందర్, ట్రైబల్ వెల్ఫేర్డి డి పోచం, ఎం పి డి రామక్రిష్ణ, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం రమాదేవి, %జీ%. ఓంకార్, ఐసిడిఎస్. ములుగు ప్రాజెక్టు పరిధిలోని వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా మహిళా సాధికారతా కేంద్రం, సఖి, డేటాప్రో సంస్థల సిబ్బంది, శిక్షణ లో పాల్గొన్న మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాటల మంత్రికుడు కేసీఆర్

ఒక సీఎం దత్తత తీసుకున్న గ్రామమే అభివృద్ధికి నోచుకోకపోవడం నియంత పాలనకు నిదర్శనమని, దత్తత గ్రామాన్ని అభివృద్ధి చేయలేనోడు రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తారని అన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ మిగులు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే, ఇప్పటి ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పుల రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని , రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ అభివృద్ధికి మాత్రం నోచుకోక పోయిందని అన్నారు. పేదవారి చిరకాల స్వప్నం ఇందిరమ్మ ఇండ్లు అని ప్రజా ప్రభుత్వంలో వారి కల నెరవేరబోతుందని ప్రజా ప్రభుత్వం పేదల కోసమే పనిచేస్తుందని అన్నారు దత్త పేరుతో ప్రభుత్వ సొమ్మును వృధా చేశాడని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చిన కేసీఆర్ బొమ్మను చూపించి ఓట్లు ఎత్తుకెళ్లడం తన అలవాటు అని హెద్దేవ చేశాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఒకవైపు అప్పులను కట్టుకుంటూ మరోవైపు అభివృద్ధిని నడిపిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య శ్రీ పథకాన్ని 10 లక్షల వరకు పొడిగించామని, 500 వంట గ్యాస్, మహిళలకు ఫ్రీ బస్సు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం వంటి పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు, గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు కూడా పేద ప్రజలకు ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22.500 కోట్ల రూపాయలతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మొదట విడత గా విడుదల చేయనున్నట్లు తెలిపారు. రానున్న మూడున్నర సంవత్సర




కాలంలో 20 లక్షల ఇండ్లను కట్టి ప్రతి పేదవారి కలను నెరవేర్చదే ప్రజా ప్రభుత్వమని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరోగ్యరంటీలను ఒక్కొకటిగా అమలు చేసామని తెలిపారు. కుటుంబ పాలన స్వార్థం కోసం ధరణి ని తెచ్చి పేద ప్రజల భూములు పెత్తందారి వ్యవస్థ గుంజుకునెల చెసిందని, ధరణి లో పేద ప్రజలు భూములు కోల్పోయి నిద్రలేని రాత్రులు గడిపారని అన్నారు, ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అండగా రైతులకు చుట్టంగా భూభారతి చట్టాన్ని తెచ్చామని అన్నారు. రైతులు ఎలాంటి సమస్యలు ఉన్నా భూభారతిలో పరిష్కారం అవుతాయని తెలిపారు. కెసిఆర్ దళితుని సీఎం చేస్తానని మాట మార్చిందే కాకా, పింక్ మీడియా ద్వారా సోషల్ మీడియాలో తప్పులను వక్రీకరిస్తున్నారని అన్నారు. గత పది సంవత్సరాల అధికారంలో కెసిఆర్ రాష్ట్రాన్ని మొత్తం దోచుకున్నాడని ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామిని తప్పకుండా నెరవేరుస్తుందని అన్నారు. తప్పుని ఒప్పుగా ఒప్పుని తప్పుగా చేసి టిఆర్ఎస్ పార్టీ నీతి శాస్త్రాలు,అబద్ధాలు చెబుతూ కాలం వెళ్ళ దీస్తూ మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారని ప్రజలు మళ్ళీ కేసీఆర్ మాటలు విని మోసపోవద్దని అన్నారు. రాహుల్ గాంధీ జన్మ దినం సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేయించి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి కి ప్రభుత్వ విప్ ఐలయ్య ,కలెక్టర్ హనుమంత రావు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, మహిళ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ బండ్రు శోభారాణి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినా ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి, మదర్ డైరీ మధుసూదన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, భాస్కరరావు, జిల్లా అధ్యక్షులు అన్నం సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు శంకర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ రెడ్డి, కోమటి రెడ్డి భాస్కర్ రెడ్డి, దొమ్మాట బాబు కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కృష్ణారెడ్డి ని కలిసిన వినయ్ ఎంపి ధర్మపురి అరవింద్

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఇటీవల నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వినయ్ కృష్ణారెడ్డి ని ఎంపి ధర్మపురి అరవింద్ గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## వినూత్నంగా ఏపిఎం పుట్టినరోజు వేడుకలు



**అక్షర విజేత, మోర్తాడ్ :**

కమ్మర్ పల్లి మండల ఐకెపి ఎపిఎమ్ కుంట గంగాధర్ బుధవారం పుట్టిన రోజు వేడుకలను ఐకెపి సిబ్బందితో కలిపి వినూత్నంగా నిర్వహించుకున్నారు. పుట్టినరోజు సందర్భంగా కేకులు ఆర్భాటాలకు వృధా ఖర్చులు చేయకుండా పలువురు పేదలకు బియ్యం పప్పులు, పండ్లు తోపాటు పలు నిత్యవసర వస్తువులను అందజేశారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ రాష్ట్ర ముఖ్య కార్యనిర్వహణ అధికారి దివ్య దేవరాజన్ సూచనల మేరకు పుట్టినరోజులు సంబరాలకు వృధా ఖర్చులు చేయకుండా సంబంధిత డబ్బును వీలైనంతలో పేదలకు సహాయపడే రీతిగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సిబ్బంది నిర్వహించారు. ఈనెల 16వ సెర్ప్ సంస్థ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్ఫ్ సీఈఓ కలవడానికి వెళ్ళినప్పుడు బోకే లకు బదులు 1,016 రూపాయ లను డిచ్పల్లి లో ఉన్న మానవతా సదన్ అనాధ శరణాలయానికి పంపి సంబంధిత రసీదును సీఈఓ అందజేసినట్లు ఏపిఎం గంగాధర్ వెల్లడించారు. ఈ అంశం ప్రచారం కోసం కాకపో యినా ఆదర్శంగా నిలిచి పలువురు పేదలకు ఎంతో కొంత మేలు జరగాలన్న కోరుకుం టున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంజి జనార్ధన్ సిసి లు శ్రీనివాస్ నవీన్ కుమార్ భలే రావు రవి భాగ్యలక్ష్మి, పీరియ అలేఖ్య, మహిళా సమాఖ్య ప్రతినిధులు వివోఏలు పాల్గొన్నారు.

## రైతు సేవ సహకార సంఘంలో సహకార విద్య, శిక్షణ, ఇంటిగ్రేటెడ్ కార్యక్రమం.

**అధ్యక్షులు డిసిసిబి చైర్మన్, టిజీ క్యాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ఘన సత్కారం.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**

తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం గురువారం ఉదయం 10 గంటలకు సహకార విద్య, శిక్షణ, ఇంటిగ్రేటెడ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని పిఎసిఎస్ సెక్రటరీ లు సంఘమును సందర్శించి సంఘ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్, టిజీ క్యాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి సంఘ సభ్యులకు అందించే సేవలు సంఘ అభివృద్ధికి కొరకు చేపట్టిన చర్యలు, పనివిధానము మొదలగు విషయముల గురించి తెలుసుకోవడం జరిగినది. అనంతరం సంఘ బ్రాంచీ బి.ఎన్. రెడ్డి నగర్, కోహెడ లోని సంఘ గోదాములు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సి.టి.ఐ ఫ్యాకల్టీ జి.ఈశ్వర్ రావు, సంఘ సెక్రెటరీ వై.రాందాస్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ బారికేడ్లను అందజేసిన మోక్ష్ డ్రెస్ యాజమాన్యం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

మోక్ష్ డ్రెస్సెస్ యజమాని ప్రవీణ్ ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ, ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్ ఐ వినోద్, శేఖర్, ఎస్ఐ రాహుమతుల్లా , ఆర్ ఎస్ ఐ చంద్రశేఖర్ తో పాటు పోలీసు సిబ్బంది కి 20 ట్రాఫిక్ బారికేడ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ బారికేడ్లను నిజామాబాద్ నగరములో ట్రాఫిక్ ను నియంత్రించడానికి, బందోబస్తులకు రోడ్ పైన ఇతర అవసరాల కొరకు ఉపయోగిస్తామని తెలిపారు. ఇన్స్పెక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ మిగతా హాస్పిటల్స్ యాజమాన్యం, వ్యాపార యజమానులు ట్రాఫిక్ నియంత్రణలో భాగస్వామ్యం కావాలని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని తెలిపినారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షర అభ్యాసం

**అక్షర విజేత, మోర్తాడ్ :**

కమ్మర్ పల్లి మండలంలోని బషీర్ బాద్ గ్రామంలో బుధవారం అమ్మ మాట. అంగన్వాడి బాట కార్యక్రమాన్ని సిడిపిఓ స్వర్ణలత ఎంపీడీవో రాజ్ శ్రీనివాస్ మండల విద్యాధికారి ఆంధ్రయ్య బుధవారం ప్రారంభించి చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించారు. అక్షర అభ్యాసంతో పాటు చిన్నారుల బరువు ఎత్తు పరిశీలించి అనంతరం చిన్నారులకు పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ జ్ఞానేశ్వరి మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాహంస, హాయాలు చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందించాలి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

ఇందిరమ్మ పథకం కింద ఇళ్లను నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇసుక కొరత కారణంగా ఇళ్ల నిర్మాణాలలో జాప్యం జరుగుతోందనే ఫిర్యాదులు రాకూడదని అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతిని కలెక్టర్ గురువారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. బాల్కొండ మండల కేంద్రంలో 41 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయగా, లబ్ధిదారులు అందరు ఇళ్లను నిర్మించుకునేలా తోడ్పాటును అందించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్న నేపథ్యంలో, లబ్ధిదారులను అన్ని విధాలుగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా ఇళ్ల నిర్మాణాలకు ముందుకు వచ్చే వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాల విషయంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే ఆర్డీఓ దృష్టికి తేవాలని సూచించారు. ఏకధాటి వర్షాలు కురిస్తే వాగులు, నదులలో వరద జలాలు చేరుకొని ఇసుక లభించే పరిస్థితి ఉండదని, దీనిని దృష్టిలో పెట్టుకుని సరిపడా ఇసుక నిల్వలను ఇందిరమ్మ లబ్ధిదారులు సమకూర్చుకునేలా చూడాలన్నారు. లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఎంపీడీఓ విజయ్ భాస్కర్ తదితరులు ఉన్నారు.

## ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**-కేక్ కట్ చేసిన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్, తదితరులు**

**-అధిక సంఖ్యలో పాల్గొన్న పార్టీ నాయకులు, శ్రేణులు**



**అక్షర విజేత ఖమ్మం:-**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభా పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ హాజరై కేక్ కట్ చేశారు. ఈ సంద ర్భంగా.. వారు మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నిజమైన దార్శనికుడని, దేశ ప్రజల సంక్షేమా నికి నిరంతరం పోరాడే సైనికుడని తెలిపారు. త్యాగధనుల కుటుంబపు ఆశా కిరణమని, అందరి శ్రేయస్సు మన ప్రియతమ నేత లక్ష్యమని పేర్కొంటూ హృదయ పూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, మహిళా, అనుబంధ సంఘాల నేతలు, యువజన కాంగ్రెస్ జిల్లా బాధ్యులు యడ్లపల్లి సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా యువజన అధ్యక్షుడు విపుల్ గౌడ్**



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

స్థానిక సంస్థ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా యువజన అధ్యక్షుడు విపుల్ గౌడ్, రూరల్ యువజన అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ లు కోరారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో నియోజవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విపుల్ గౌడ్, తూంపల్లి మహేందర్ సంయుక్తంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రాబొయే ఎంపిటిసి, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇచ్చి, గెలిచే విధంగా తోడ్పడాలని అన్నారు. నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు ప్రతి ఒక్కరు గ్రామ గ్రామాన వెళ్లి, స్థానిక ఎన్నికల ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కిరణ్ అనుపాల్, నిజామాబాద్ జనరల్ సెక్రెటరీ ఆకాశ్ రెడ్డి , రూరల్ ఉపాధ్యక్షులు మోతే నవీన్ రెడ్డి, ఎండి ఇర్ఫాన్, సొప్పరి వినోద్, రూరల్ జనరల్ సెక్రెటరీ పురుషోత్తం, నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తూర్పు రాజేష్, నాడ్కుడా వెంకటేష్, సతీష్ రెడ్డి, దమా సుమన్, కాల్పోల్ వంశీ, మైలారం మధు, మొట్టల రాము, జీవన్ నాయక్, చౌకీ వెంకటేష్, రోహిత్ గౌడ్, కేతవత్ తిరుపతి, రవి నాయక్, సంజీవ్, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకమే నా బలంగా, అవినీతిపై నిరాడంబర పోరాటం కొనసాగుతుంది : ఈటల



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

ప్రధాని నరేంద్ర మోదీ 11 ఏళ్ల పాలన పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఎగ్జిబిషన్‌లు దేశవ్యాప్తంగా జరుగుతున్నాయని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. ఇంపీరియల్ గార్డెన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మల్కాజ్గిరి దేశంలోనే అతిపెద్ద పార్లమెంటు నియోజకవర్గమని, 38.4 లక్షల ఓటర్ల నమ్మకాన్ని గెలుచుకున్నానని తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 65% ఓట్లతో బీజేపీ విజయం సాధించిందని గుర్తుచేశారు. తన అనుభవం, సమర్పణతో ప్రజల నోళ్లలో నాలుకగా మారేందుకు కృషి చేశానని, 11 ఏళ్ల మోదీ పాలనను ఎగ్జిబిషన్ రూపంలో ప్రజల ముందుంచుతున్నామన్నారు. కరోనా సమయంలో ఆరోగ్యశాఖ మంత్రిగా, ఉద్యమ కాలంలో అసెంబ్లీ ఫ్లోర్ లీడర్‌గా పని చేసిన తనపై ప్రజలకు అపారమైన నమ్మకం ఉందని చెప్పారు.

**ప్రస్తుత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**

రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చిన తర్వాత ప్రజలకే అన్యాయం చేశారని విమర్శించారు. హైడ్రా పేరిట పేదల ఇళ్లను కూలగొట్టే ప్రయత్నాలు, మూసీ ప్రక్షాళన పేరుతో కాలనీలపై దాడులు ప్రభుత్వానికి మానవతా విలువలు లేవన్నదానికి నిదర్శనమని ఎత్తిచూపారు. ప్రజలకు అండగా నిలబడి కాపాడిన తన పోరాటాలను గుర్తుచేశారు.

**అవినీతిపై సవాళ్లు**

కాళేశ్వరం అవినీతి అంశంపై మాట్లాడుతూ, క్యాబినెట్ ఆమోదం లేకుండా పెద్ద ప్రాజెక్టులు జరుగవని, అన్ని ఆధారాలు ఇచ్చేందుకు సిద్ధమన్నారు. అవినీతి విచారణకు సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. "దమ్ముంటే రిపోర్ట్ మీద చర్యలు తీసుకోండి" అంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు.

**ప్రజల నమ్మకం - బలమైన ఆయుధం**

సాధారణ ప్రజల కష్టాల్లో భాగస్వామిగా ఉండడమే తన విజయరహస్యమని పేర్కొన్నారు. "బాధ ఉన్న చోట ఈటల ఉన్నాడు" అనే నమ్మకాన్ని ప్రజల్లో నాటామని చెప్పారు. అసైన్మెంట్ భూములపై అన్యాయాల నుంచి ప్రజలను రక్షించామని, బుచ్చమ్మ ఆత్మహత్యలో ప్రభుత్వ పాత్రను ప్రశ్నించారు.

**కంటోన్మెంట్ అభివృద్ధి అంశం**

కంటోన్మెంట్ నియోజకవర్గానికి నిధుల కొరత లేదని, రక్షణ శాఖ ఇప్పటికే రోడ్ల నిర్మాణానికి భూములకు ఆమోదం తెలిపిందని, 300 కోట్ల నష్టపరిహారం కంటోన్మెంట్ బోర్డుకు వచ్చేలా కేంద్రం కృషి చేస్తోందన్నారు.జూన్ 22న నిర్వహించనున్న 11 ఏళ్ల మోదీ పాలనపై ఛాయాచిత్ర ప్రదర్శన కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. "అవినీతిని ఖండిస్తూ - అభివృద్ధికి మార్గదర్శకుడిగా" తన పోరాటం కొనసాగుతుందని స్పష్టంచేశారు.

## వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**

: సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిజామాబాద్ జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ ను నియమిస్తూ సోషల్ జస్టిస్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డా. కొప్పుల విజయ్ కుమార్ నియామకపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రెటరీ డా. గంప హనుమగౌడ్, తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రెటరీ నవీన్ కుమార్, తెలంగాణ స్టేట్ సెక్రెటరీ బట్టి దత్తాద్రిగౌడ్, తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ కమిటీ చైర్మన్ రమేష్ లు జిల్లా వైస్ చైర్మన్ గా మాచర్ల సాయికిరణ్ గౌడ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వర్కింగ్ కమిటీ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**
**మెండోరా తహసీల్ కార్యాలయం సందర్శన**





అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. జక్రాన్పల్లి మండలం కేష్పల్లి లో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. అర్జీదారుల సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి. వాటిని ఆన్లైన్ లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను ఆరా తీశారు. వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులు అందించాలని, సంబంధిత రిజిస్టర్లలో వివరాలు రాయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సాంకేతిక అంశాలను జాగ్రత్తగా గమనించాలని, సమస్యల వారీగా అర్జీలను విభజిస్తూ, పక్కాగా రికార్డులలో పొందుపర్చాలని అన్నారు. ఎలాంటి వివాదాలు లేని తహసీల్దార్ స్థాయిలో పరిష్కరించదగిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు. సదస్సులలో ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తును స్వీకరించాలని, సానుకూలంగా ఉన్న సమస్యలను సాధ్యమైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఒకవేళ సమస్యను పరిష్కరించేందుకు నిబంధనలు అంగీకరించని పక్షంలో దరఖాస్తుదారుడికి ఆ విషయాన్ని స్పష్టంగా అర్ధమయ్యే రీతిలో తెలియజేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దరఖాస్తుదారులను పదేపదే తిప్పుకోకూడదని, సదస్సులో అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా వ్యవహరించాలని రెవెన్యూ బృందాలకు హితవు పలికారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, పూర్తి రికార్డుల ఆధారంగానే వాటిని పరిష్కరించాలని సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులు ముగిసిన మీదట క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని వివరాల నమోదులో తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అర్హులైన వారికి పూర్తి న్యాయం జరిగేలా సానుకూల దృక్పథంతో పని చేయాలని, అప్పుడే భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణకు సార్థకత చేకూరి, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని కలెక్టర్ అన్నారు. అనంతరం కలెక్టర్ మెండోరా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని ఎనిమిది గ్రామాలలో రెవెన్యూ సదస్సుల ద్వారా సేకరించిన దరఖాస్తులను పరిష్కరిస్తున్న తీరును కలెక్టర్ అడిగి తెలుసుకుని, రికార్డులను పరిశీలించారు. వివిధ కారణాల వల్ల రెవెన్యూ సదస్సులలో దరఖాస్తులు అందించే అవకాశం లభించని వారి నుంచి కూడా భూ సమస్యలపై దరఖాస్తులు తీసుకోవాలని, అన్ని అర్జీలు పరిష్కరించిన మీదట భూ సంబంధిత సమస్యలు మళ్లీ తెర పైకి రాకూడదని అన్నారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్లు కిరణ్మయి, సంతోష్ రెడ్డి, సంబంధిత రెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## సీజన్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



అక్షర విజేత, మోర్తాడ్ :

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ అన్నారు. గురువారం మండలంలోని చౌటుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు దోమల నియంత్రణ మలేరియా జ్వరాలు డెంగ్యూ నిర్మూలన పై ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచన చేయాలని కోరారు. జ్వరాలు రాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా దోమలను అరికట్టే విధముగా ఇంటిలో దోమల జాలీలను ఏర్పాటు చేసుకోవాలని, గ్రామాలలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి నిర్మూలించాలని ఆయన అన్నారు. ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లకు గ్రామాలలో ప్రతి మంగళవారం శుక్రవారం పరిసరాలను పరిశుభ్రంగా ప్రతి ఇంటి ముందు శుభ్రంగా ఉంచుకోవాలని తీసుకుని ఆహారం పట్ల జాగ్రత్త వహించాలే ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే దగ్గర్లో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్త పరీక్షలు చేసుకొని మందులు తీసుకొని తొందరగా అరికట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ వైద్యాధికారి డాక్టర్ స్పందన హెచ్ఈఓ సత్యనారాయణ సూపర్వైజర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఓఆర్ఆర్ మండలాల రైతులకు రైతు భరోసా విడుదల చేయాలి

కిసాన్ మోర్చా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జక్కా రవీందర్ రెడ్డి.
బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నా.
అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కి తరలింపు.



అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో జక్కా రవీందర్ రెడ్డి అధ్యక్షతన రైతు భరోసా పైన రాస్తారోక నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ఉద్దేశము ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఔటర్ రింగ్ రోడ్ కి దగ్గరగా ఉన్న మండలాలకు రాష్ట్ర ప్రభుత్వము రైతులకు విడుదల చేసిన రైతు భరోసా నిధులు ఇవ్వకుండా రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పైన ఇబ్రహీంపట్నం చౌరస్తానందు గురువారం భారతీయ జనతా కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో రాస్తారోక రైతులతో కలిసి నిర్వహించడం జరిగింది. ఈ రైతు భరోసా రాస్తారోక నిర్వహిస్తుండగా ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నోముల దయానంద్ గౌడ్, ముత్యాల భాస్కర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మర్పల్లి అంజయ్య యాదవ్, రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నాయని సత్యనారాయణ, భువనగిరి పార్లమెంటు కో కన్వీనర్ నారాయణ యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు పాపయ్య గౌడ్, ఇబ్రహీంపట్నం మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ టేకుల రామ్ రెడ్డి, తుర్కయంజాల్ సొసైటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా బీజేపీ కౌన్సిల్ మెంబర్ ఆడెపు రాఘవేంద్ర స్వామి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు కంబల్లపల్లి విఠల్ రెడ్డి, మున్సిపల్, మండల అధ్యక్షుడు ముత్యాల మహేందర్, గోదాల శేఖర్ రెడ్డి, నియోజకవర్గ రాష్ట్ర జిల్లా సీనియర్ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# నిస్వార్థ శ్రామికుడు రాహుల్ గాంధీ

**-జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**
**-డిసిసిలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు**







అక్షర విజేత ఖమ్మం:-

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో లోక్ సభ పక్షనేత ఏ ఐ సి సి అగ్రనేత రాహుల్ గాంధీ కి 55 వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు , జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూదేశం కోసం తన నానమ్మ ని పోగొట్టుకున్నాడని కానీ ఆ నానమ్మ నుండి వొచ్చిన మొండి పట్టుదలని పోగొట్టుకోలేదు అని అన్నారు.దేశం కోసం అత్యున్నత పదవిని త్యాగం చేసిన అమ్మకి కొడుకుగా తమని ద్వేషించిన వాళ్ళని సైతం ప్రేమించాడాని కానీ తన ప్రజల మీద ప్రేమని మాత్రం ఎప్పుడూ వొదులుకోలేదు అని తెలిపారు.మనుషులందర్నీ ఒకేలా ప్రేమించే మంచి మనసుని కొంతమంది ఎంత నిందించినా, ఎంత ద్వేషించినా చిరునవ్వుతో భరించాడు కానీ ప్రేమించటం మాత్రం మానుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా, ఐఎన్ టి యు సి, యూత్ కాంగ్రెస్,సేవాదళ్, మైనారిటీ, ఓబీసీ సెల్ అద్యక్షులు - దొబ్బల సౌజన్య, కొత్తా సీతారాములు, వేజండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్,మిక్కిలినేని నరేంద్ర,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,చామకూరి వెంకటనారాయణ, మలీదు వేంకటేశ్వరరావు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాద్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ కమిటి అనుబంధ సంఘాల అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్ భేగ్, దేవత్ శంకర్ నాయక్, కన్నం ప్రసన్నకృష్ణ,నగర కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ,సంపటం నరసింహారావు,షేక్ జానిమియా,యూసఫ్, జాకీర్ హుస్సేన్, నాళం సతీష్, బోడ శ్రావణ్, రజ్జీ, కాళంగి కనకరాజు, బీరెడ్డి రమేష్,కొలికపొంగు రమేష్ ,మహమూద్, బొమ్మ ఉదయ్, నూకారపు వేంకటేశ్వరరావు,గద్దం వెంకటయ్య, షేక్ పాషా, జాని, జి వి వి ఎల్ నరసింహారావు,ముజాహిద్దీన్,నారపోగు సుదర్శన్, భూక్యా సురేష్ నాయక్, జగదీష్, పర్వత శ్రీనివాస్,హరినాథ్, కమతం రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, గంగిశెట్టి శ్రీనివాస్, బెజ్జం గంగాధర్, అల్లే సాయికిరణ్,దండా ప్రసాద్, బిక్షపతి రాథోడ్, కలిమెల భద్రం,ఫరీద్ ఖాద్రి,సక్రూ,ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ,ప్రతిభారెడ్డి, లక్ష్మీ, సుగుణ,కిరణ్, రమాదేవి , అభిరామ్ , రమణ, సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-4 విడతల్లో 5 లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలో జమ**
**-ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా చర్యలు**





అక్షర విజేత ఖమ్మం:-

ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్.ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లను లబ్దిదారులు త్వరగా నిర్మించు కోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామంలో పర్యటించి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. లబ్ధిదారులు మేళ్ళచెరువు వెంకమ్మ, గరిక రాధ లతో మాట్లాడి నిర్మాణ సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఇతర వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం వేగంగా చేసుకుంటే ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని అన్నారు. బేస్మెంట్ వరకు పనులు పూర్తయితే ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. 4 విడతల్లో మొత్తం 5 లక్షల రూపాయలు ప్రభుత్వ సహాయం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఎటువంటి సమస్యలు వచ్చిన వెంటనే తెలియజేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక సమస్య రాకుండా కూపన్ ద్వారా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## ఫతేపూర్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

అక్షర విజేత, ఆర్మూర్ :

కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా ఆర్మూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిన్న రెడ్డి అధ్యక్షతన జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రవీణ్ , పోశెట్టి , సునీల్ రెడ్డి , శ్రీకాంత్ , లవన్ బొల్లపల్లి ప్రవీణ్ గౌడ్ , శ్రీకాంత్ , చేపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, నూత్ పల్లి భాస్కర్, బొబ్బిలి సుభాష్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



**అక్షర విజేత, గణపురం:**

దివ్యాంగులకు ప్రభుత్వం ఎల్లపుడు అండగా ఉంటుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం ఐడి ఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలోమహిళా,శిశు,దివ్యాంగుల,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అలింకో వారి సహాయంతో దివ్యాంగులకు సహాయ ఉపకరణముల పంపిణి శిభిరాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాలలో ముందుండాలని దివ్యాంగులకు అద్భుతమైన తెలివి తేటలు, ప్రతిభా పాటలు ఉంటాయని తెలిపారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో దివ్యాంగులకు ప్రత్యేక కోట ఏర్పాటు చేసి వారిని ఆర్థికంగా బలపడేందుకు తోడ్పడతామని అన్నారు.జైపాల్ రెడ్డి దివ్యాన్ గుడు అయినప్పటికి సుదీర్ఘ కాలం పాటు రాజకీయ నాయకుడుగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు.లోకల్ బాడి ఎన్నికల్లో సైతం దివ్యాంగుల ప్రజాసేవలో భాగస్వాములు కావాలనిఆయనఆకాంక్షించారు.అలీంకో సంస్థ ద్వారా జిల్లా వ్యాప్తంగా 204 భూపాలపల్లి నియోజక వర్గంలో 154 దివ్యాంగులకు 21 రకాల వివిధ సహాయ ఉపకరణాలు అందించడం జరుగిందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ అమృతం పథకం ద్వారా జిల్లాలో 8640 మంది 14 నుండి 18 సంవత్సరాల వయసు గల కిషోర బాలికలను గుర్తించి వారిని రక్త హీనత నుండి కాపాడడి, సంపూర్ణ ఆరోగ్య వంతులుగా తయారు చేసేందుకు పల్లి పట్టీలు,మిల్లెట్ పట్టీలు, నెలకు రెండుసార్లు అందించనున్నట్లుతెలిపారు.మహిళలు ఆరోగ్య పరిరక్షణ లో భాగంగా ప్రభుత్వం ఇందిరమ్మ అమృతం కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు.మంచి పౌష్టిక ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం దివ్యాన్గులకు ఉప కరణాలు అందచేశారు.



# భూ భారతిలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం

## శ్రద్ధగా శిక్షణ పొంది రైతులకు న్యాయం చేయండి
## లైసెన్స్డ్ సర్వేయర్ల శిక్షణ తరగతులను తనిఖీ చేసిన కలెక్టర్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైసెన్స్ సర్వేయర్ల కోసం ఎంపికైన అభ్యర్థులకు అందిస్తున్న శిక్షణ తరగతులను కలెక్టర్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనుభవజ్ఞులైన వారిచే అందిస్తున్న సర్వే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అభ్యర్థులకు హితవు పలికారు. మానవ జీవితంలో ప్రతి ఒక్కరికీ భూములకు సంబంధించిన అంశం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉంటుందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎలాంటి గట్టు తగాదాలు లేకుండా ఉండేందుకు గాను, హద్దులను పక్కాగా నిర్ధారిస్తూ సర్వే మ్యాప్ లను పాస్ బుక్కులలో పొందుపర్చాలని నిర్ణయించిందని అన్నారు. ప్రభుత్వ సర్వేయర్ల కొరతను అధిగమించేందుకు లైసెన్స్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని నిర్ణయించి శిక్షణ ఇప్పిస్తోందని తెలిపారు. భూముల క్రయవిక్రయాలు, సక్సేషన్ వంటి వాటికి సంబంధించి క్షేత్రస్థాయిలో భూముల సర్వే జరిపి మ్యాప్ లను రూపొందించాల్సి ఉంటుందన్నారు. లైసెన్సుడ్ సర్వేయర్లు సర్వే జరిపి భూముల హద్దులు, సమగ్ర వివరాలతో సర్వే మ్యాప్ లను సమర్పిస్తే, వాటిని ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి ఆమోదించిన మీదట పట్టా పాస్ బుక్ కు జత చేయడం జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శిక్షణ సందర్భంగా నేర్పించే అంశాలను చక్కగా ఆకళింపు చేసుకోవాలని, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. లైసెన్స్ సర్వేయర్లకు గెట్టు, భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు తదితర అంశాలపై థియరీ క్లాసులతో పాటు క్షేత్రస్థాయిలో చెయిన్ సర్వే, మ్యాప్ రీడింగ్ వంటి వాటిలో అందిస్తున్న శిక్షణను చక్కగా నేర్చుకుంటే మంచి ఆదాయ వనరుతో పాటు చక్కటి గుర్తింపు పొందవచ్చని సూచించారు. భూ సంబంధిత సమస్యలలో అత్యధికంగా సర్వేతో ముడిపడిన అంశాలే ఎక్కువగా ఉన్నందున లైసెన్సుడ్ సర్వేయర్లు చక్కగా సేవలందిస్తే, అనేక భూ సమస్యల దరఖాస్తులు పరిష్కారం అవుతాయని, తద్వారా భూ వివాదాలకు తావు లేకుండా చేయాలనే ప్రభుత్వ సంకల్పం నెరవేరుతుందని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, ఏమాత్రం సంశయానికి లోను కాకుండా వాటిని నివృత్తి చేసుకోవాలని సూచించారు. 50 రోజుల పని దినాలలో కొనసాగే శిక్షణ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులతో పాటు తాను కూడా ఎప్పటికప్పుడు నిశితంగా పర్యవేక్షిస్తానని అన్నారు. ఎలాంటి ఒత్తిళ్లు, ప్రలోభాలకు లోను కాకుండా బాధ్యతలు నిర్వర్తించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన ఎంతో ముఖ్యమని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి జూలై 28, 29 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వం పరీక్షను నిర్వహిస్తుందని, ఈ పరీక్షలో నిర్ణీత మార్కులతో ఉత్తీర్ణులు అయిన వారికి లైసెన్సుడ్ సర్వేయర్లుగా ప్రభుత్వం గుర్తింపు పత్రాలను జారీ చేస్తుందని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ అశోక్, సిబ్బంది ఉన్నారు.

# సాయిరామ్ హాస్పిటల్స్‌లో ఘనంగా వరల్డ్ కిడ్నీ క్యాన్సర్ డే అవగాహన కార్యక్రమం

- ఖమ్మంలో మొట్టమొదటి సారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియస్ క్లినిక్, ఈఎంఐ ఫెసిలిటీ ఫీవర్ క్లినిక్ ప్రారంభించిన సాయిరామ్ హాస్పిటల్స్
- ముఖ్య అతిధిగా హాజరైన ఖమ్మం జి జి హెచ్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్
- అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న వందకు పైగా స్టూడెంట్స్







**అక్షర విజేత ఖమ్మం:**

ప్రపంచ కిడ్నీ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా సాయిరామ్ హాస్పిటల్స్ ప్రాంగణంలో కిడ్నీ క్యాన్సర్ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కిడ్నీ క్యాన్సర్ గురించి ప్రజలలో అవగాహన కల్పించడం, ముందస్తు గుర్తింపును ప్రోత్సహించడం, రోగులు, వారి కుటుంబాలకు నిపుణుల సంప్రదింపుల ద్వారా మద్దతు అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సునీల్ కుమార్ జంగాలా ఆధ్వర్యంలో సాయిరామ్ హాస్పిటల్ వైద్య నిపుణులు, కిడ్నీ క్యాన్సర్ లక్షణాలు, ప్రమాద కారకాలు, నివారణ, చికిత్స గురించి సమాచారాన్ని అందించారు. ఖమ్మం జి జి హెచ్ %డ% ప్రభుత్వ వైద్య కళాశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ మాట్లాడుతూ "గత కాలంలో అంటువ్యాధులు చాలా ఎక్కువగా ఉండేవి, ఇప్పుడు అవి తగ్గుముఖం పట్టి, కాన్సర్ సంబంధిత వ్యాధులు ఎక్కువయ్యాయి, కాన్సర్ మహమ్మారిలా మారి ప్రాణాంతకం కాకముందే గుర్తించి చికిత్స పొందడం ఉత్తమం" అని అన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సునీల్ కుమార్ జంగాల ఎం.డి తో పాటు డాక్టర్ స్వాతి జంగాల చైర్మన్, శ్రీధర్ జంగాల – డైరెక్టర్, డాక్టర్ వెంకటేష్ సి.ఈ.ఓ, డాక్టర్ విజేష్ వర్మ నెఫ్రోలోజిస్ట్ డాక్టర్ వెంకటేష్ పున్న సర్జికల్ ఆంకాలజిస్ట్ %డ% డాక్టర్ త్రిశూల్ రెడ్డి జనరల్ ఫిజీషియన్ పాల్గొన్నారు.

కార్యక్రమం లో భాగంగా ఖమ్మం లో మొట్టమొదటి సారిగా ఫ్రీ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్ ను ప్రారంభించారు, ఎవరికైతే కాన్సర్ నిర్ధారణ పై సందేహాలు ఉంటె ఫ్రీ గా సాయి రామ్ హాస్పిటల్స్ కాన్సర్ సెకండ్ ఒపీనియన్ క్లినిక్ ని సందర్శించొచ్చు. వీటితో పాటు చికిత్స ఖర్చులను సులభమైన వాయిదాలలో చెల్లించే సౌకర్యం( ఈ ఎం ఐ ) అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక రాబోయే వర్షాకాలంలో జ్వరాలు, ఇన్ఫెక్షన్ల నివారణ కోసం ప్రత్యేక ఫీవర్ క్లినిక్ కూడా అందుబాటులోకి తీసుకొచ్చారు.

# ప్రజలకు అందుబాటులో లేని మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ.

**ఎప్పుడు కాళీ కుర్చీ మాత్రమే దర్శనం.**
**ప్రజా సమస్యలు పక్కనపెట్టి వసూళ్ల దందా చేస్తున్నారంటూ ఆరోపణలు.**

**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-**



ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ ప్రజా సమస్యలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, ప్రజలు మున్సిపల్ కార్యాలయానికి తమ సమస్యలను వివరించడానికి వెళ్తే ఎప్పుడూ ఖాళీ కుర్చీ దర్శనమిస్తుందని ఆదిభట్ల మున్సిపల్ ప్రజలు ఆరోపిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ మున్సిపల్ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మున్సిపల్ కార్యాలయానికి ఎప్పుడు వెల్లిన కాళీ కుర్చీ దర్శనమిస్తుంది. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ ను చరవాణి ద్వారా సంప్రదించగా స్పందించకపోవడంతో విలేకరుల ఫోన్ కి స్పందించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని విచారణ వ్యక్తం చేస్తూ ప్రజలకు అందుబాటులో లేని మున్సిపల్ కమిషనర్ పై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**కమిషనర్ తో సామాన్య ప్రజలకు "తప్పని తిప్పలు" బిఆర్ఎస్ నాయకులు పల్లె రాకేష్ గౌడ్.**

మున్సిపాలిటీలోని సమస్యలపై విన్నపించడానికి మున్సిపల్ కార్యాలయానికి ఎప్పుడు వెల్లిన కాళీ కుర్చీ దర్శనమిస్తుందని మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ ప్రజలకు అందుబాటులో లేకుండా ప్రజా సమస్యలు పక్కనపెట్టి మున్సిపాలిటీలో కొత్తగా నిర్మిస్తున్న భవనాలకు పర్మిషన్ల పేరిట వస్తువుల దందా నిర్వహిస్తున్నారని, మున్సిపల్ కార్యాలయం ఎదురుగా వీధి దీపాలు పనిచేయడం లేదని అనేకసార్లు తన దృష్టికి తీసుకెళ్లిన కనీసం స్పందించడం లేదని, మున్సిపల్ కమిషనర్ తో సామాన్య ప్రజలకు తప్పని తిప్పలు గా మారిందని టిఆర్ఎస్ పార్టీ 9వ వార్డు అధ్యక్షుడు పల్లె రాకేష్ గౌడ్ తెలిపారు.



# ఇక జరగబోయేది మహాసంగ్రామమే సిద్ధంగా ఉండాలి



**అక్షరవిజేత, పెబ్బేరు:**

పెబ్బేరు మండలంలోని గుమ్మడం గుమ్మడం తాండ తిప్పాపల్లి అయ్యవారిపల్లె గ్రామాలలో వనపర్తి అభివృద్ధి ప్రదాత మాజీ వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక సంస్థలు ఎప్పుడు పెట్టిన సిద్ధంగా ఉండాలని మండల అధ్యక్షులు వనం రాములు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల నాయకులు పర్యటించారు.ఎన్నికల్లో కల్లి బొల్లి హామీలు చెప్పి గద్దెనెక్కిన ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాన పోలేదు.రైతు బంధు ఎకరానికి 15,000 ఇస్తా అని చెప్పి , ఇవ్వకుండా రైతులను వంచించింది. ఆరుకాలం పండించిన రైతు కి నీళ్లు ఇవ్వకపోగా, నానా తిప్పలు పడి పంట పండి%శీ%చాక తరుగు పేరు తో రైతు నడ్డి విరగొట్టిన పరిస్థితి చూస్తున్నాం. అలాగే తులం బంగారం ఇస్తా అని మోసం చేశాడు. యిలా ఏది చూసినా రైతులను ప్రజలను ఇబ్బంది పెట్టే పరిస్థితి ఉంది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసపోతే గనక మనను దేవుడు కూడా కాపాడలేడు. కనుక స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్.పార్టీ గెలవాలని మండల నాయకులు కోరారు.కార్యక్రమం లో టౌన్ పార్టీ అధ్యక్షులు దిలీప్ రెడ్డి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు కర్రే స్వామి పెద్దింటి వెంకటేష్ వడ్డె ఈశ్వర్ రాజశేఖర్ సోషల్ మీడియ కన్వీనర్ వడ్డె రమేష్ మధు గోవిందు నాయుడు గట్టయ్య రంగదాస్ స్వామినాథ్ బాలస్వామి సాయి చెన్నయ్య ఆంజనేయులు బాలస్వామి సోషల్ మీడియ మూర్తి అంజి రవి సొప్పరి బీచుపల్లి మద్దిలేటి సోషల్ మీడియ కురుమూర్తి వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీఆర్ కృష్ణయ్య విజ్ఞప్తి మేరకు దేవరకొండ ఎంజెపిబీసీ కళాశాలలో సిఇసి గ్రూపు యధాతధం



**అక్షర విజేత, దేవరకొండ**

దేవరకొండ బీసీ గురుకుల బాలుర, బాలికల ఉన్నటువంటి సి యి సి గ్రూప్ ను నార్కెట్ పల్లి కి మార్చడం వలన దేవరకొండ పరిసర ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులు, పేరెంట్స్ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. హైదరాబాద్ లో ఉన్నటువంటి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీ గురుకులాల్లో ఉన్నటువంటి సిఎస్ గ్రూపులు యధావిధిగా ఉంచాలని వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి గురుకుల సెక్రటరీ సైదులు తో మరియు నల్గొండ ఆర్ సి ఓ తోటి మాట్లాడారు ఆ ప్రాంతం వెనుకబడిన ప్రాంతం బీసీ, ఎస్సీ ,ఎస్టీలు చదువుకుంటూ ఉన్నారు అక్కడ సీఈసీ గ్రూపును తొలగించడం వల్ల పేద విద్యార్థులకు అన్యాయం కలిగే అవకాశం ఉంది కావున వెంటనే ఆ గ్రూపును యధాతథంగా ఆ పాఠశాలను ఉంచాలని విజ్ఞప్తి చేయగా వారు స్పందించి యధాతథంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పసునూరి చంద్రశేఖర చారి పాలకూర లింగయ్య గౌడ్ , హనుమంతు యాదయ్య , యాదయ్య, పల్లె యాదగిరి, లింగంపల్లి శ్రీనివాస్, ఇస్లావత్ సోమని, పాతులావత్ లచ్చిరాం, ఇస్లావత్ మంగు నాయక్,పృథ్వి మరియు తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ఆసుపత్రుల్లో అవసరం లేని పరీక్షలతో దోపిడీ

## పరీక్షలు నిర్వహించినా తేలని వ్యాధి లక్షణాలు కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ






**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

జిల్లా కేంద్రంలో గల ప్రైవేటు అస్పత్రులకు చికిత్స నిమిత్తం వెళ్తే రోగికి నయం చేయాల్సిన వైద్యులు ప్రాణాలే తీస్తున్నారు. వ్యాధిని గుర్తించక పోగ అడ్డమైన పరీక్షలు నిర్వహించి ప్రజల జేబులకు చిల్లలు వేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే... నిజామాబాద్ నగరంలోని ప్రగతినగర్ లోని గల ఎండల టవర్ వద్ద ప్రసిద్ధిగాంచిన ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అమర్ అనే పేషెంట్ చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో చేరాడు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు గత 40 రోజుల క్రితం ఆసుపత్రిలో చేరితే అవసరం లేకున్నా అవసరమున్నట్లు రోగి కుటుంబసభ్యులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. పరీక్షలో ఆపరేషన్ చేయాలని చెప్పి సదరు బాధితుడి కుటుంబ సభ్యుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు గుంజి ఆపరేషన్ చేశారు. అనంతరం సదరు రోగిని డిశ్చార్జ్ చేశారు. కానీ వారు చేసిన ఆపరేషన్ వల్ల రోగికి నయం కావలసిన వ్యాధి మరింత ముదిరింది. దీంతో ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ రోగి తమ బంధువుల వద్ద అప్పులు చేసి కుటుంబసభ్యుల తోడుతో మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ లోని మరో ఆసుపత్రికి వెళ్లాడు. అక్కడి వైద్యుడు పరీక్షించి శస్త్రచికిత్స చేసి ప్రాణాలు నిలబెట్టాడు. బాధితుడు తనకు జరిగిన అన్యాయంపై ఆసుపత్రి వైద్యుడిని ప్రశ్నించగా పొంతనలేని సమాధానం ఇచ్చారు. అయినా సదరు రోగి కుటుంబ సభ్యులు తమకు జరిగిన అన్యాయంపై వెనక్కి తగ్గకపోవడంతో రోగి కుటుంబ సభ్యులతో ఆసుపత్రి వైద్యులు కొందరు పెద్దల సమక్షంలో రాజీ కుదుర్చినట్లు తెలిసింది. ఇలాంటి సంఘటనలు నిజామాబాద్ లో ప్రతినిత్యం ఏదో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో జరుగుతున్నాయి. కానీ సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ కానీ, జిల్లా యంత్రాంగం కానీ ఈ ఆసుపత్రులపై దృష్టి సారించకపోవడంతో వైద్యుల వ్యాపారం మూడు పువులు... ఆరు కాయలుగా కొనసాగతున్నాయి. జిల్లా యంత్రాంగం దృష్టిసారిస్తే పేద ప్రజలకు న్యాయం జరిగే అవకాశాలు ఉంటాయి.

# రక్షణ రంగంలో భారత సాంకేతిక విజయం

## ఐఐఎం డైరెక్టర్ హిమాన్షు రాయ్






**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:**

సికింద్రాబాద్ తిరుమలగిరిలోని ఎలక్ట్రానిక్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్ కళాశాలలో (ఏంసీఈఎంఈ) 107వ స్నాతకోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. 43వ టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలను అందజేశారు. ముఖ్య అతిథిగా భారతదేశ ప్రఖ్యాత మేనేజ్‌మెంట్ విద్యాసంస్థ ఐఐఎం ఇండోర్ డైరెక్టర్ డాక్టర్ హిమాన్షు రాయ్ హాజరై అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధునిక యుద్ధ ఆయుధాలు, డ్రోన్ల ఫోటో ప్రదర్శనను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్షణ రంగంలో టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇప్పటి యుద్ధాలు సాంకేతిక ఆధారితంగా మారిపోయాయని తెలిపారు. యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి, సైనిక రంగానికి తగిన నైపుణ్యం కల్గించేందుకు ఈ కోర్సులు మేలైన వేదికగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. భారత రక్షణ రంగం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇతర దేశాలపై ఆధారపడకుండా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఆపరేషన్ సింధూర్ ఉదాహరణగా ప్రస్తావిస్తూ, భారత్ డిఫెన్స్ టెక్నాలజీ సామర్థ్యం ప్రపంచంలోనే విశిష్టంగా నిలుస్తోందని తెలిపారు. డ్రోన్లు, రోబోటిక్స్, ఎయ్‌ఐ వంటి టెక్నాలజీలను సమర్థవంతంగా వినియోగించి దేశ రక్షణను బలోపేతం చేస్తున్నారని వివరించారు. అలాగే తెలంగాణలో ఐఐఎం స్థాపనకు అనుకూల వాతావరణం ఉన్నందున, దీని కోసం చర్యలు తీసుకోవచ్చని హిమాన్షు రాయ్ అభిప్రాయపడ్డారు. ఈ స్నాతకోత్సవం ఏంసీఈఎంఈ విద్యార్థులకు గుర్తుండిపోయే ఘనమైన ఘట్టంగా నిలిచింది.

# ప్రతి ప్రతి ఒక్కరూ తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. గురువారం నాడు సూర్యాపేట జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ మార్పులు సాధించిన విద్యార్థులకు జడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు గోల్డెన్ బాయ్స్ ఆధ్వర్యంలో మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థికి లక్ష రూపాయలు, రెండవ ర్యాంక్ సాధించి న విద్యార్థికి 50,000/- మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థికి 20000/- రూపాయల నగదు బహుమతి ప్రధానం చేసిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్యఅతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా నోట్ బుక్స్ యూనిఫార్మ్, మధ్యాహ్న భోజనము సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అత్యంత శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ పద్దతిలో భోధన అందిస్తున్నారని కాబట్టి పేదలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి అన్ని రకాల సౌకర్యాలను పొందాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. 2024 25 సంవత్సరంలో సూర్యాపేట జెడ్ పి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరిక్షలలో అత్యుత్తమ స్థాయి మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ సందర్భంగా నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ బాయ్స్ సభ్యులు జడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ గోలి పద్మ పాల్గొన్నారు. పాఠశాలలో హింది ఉపాధ్యాయులుగా పనిచేసిన సుగుణ జ్ఞాపకార్థం వారి కుమారులు సంతోష్ ,సహకార్ సజీవ్ చేతుల మీదుగా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థిని మహాలక్ష్మికి లక్ష రూపాయల నగదు ప్రశంస పత్రం అందజేశారు...

రెండవ ర్యాంక్ విద్యార్థిని సిరి ప్రియ కు 50,000/- లను నంద్యాల రవీందర్ రెడ్డి, మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థిని కోమలి కి 20,000/- లను కొప్పుల రవీందర్ రెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నగదు, ప్రసంశా పత్రం ఆందజేశారు.. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్పోర్ట్స్ షూ లను తమ స్వంత ఖర్చులతో అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు



# భూ సమస్యలు భూ భారతి తోనే పరిష్కారం




**అక్షర విజేత గజ్వేల్ :**

భూ సమస్యలు భూ భారతి తోనే పరిష్కారం అవుతాయని రైతులు భూభారతి రెవెన్యూ సదస్సు ను సద్వినియోగం చేసుకోవాలి అని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వుడేం తిరుపతిరెడ్డి అన్నారు. రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలి అని తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. గురువారం మర్కూక్ మండలం నరసన్నపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి భూ సమస్యలు ఉన్న రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించామని. రెవెన్యూ సదస్సుల ద్వారా మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 1200 దరఖాస్తులు వచ్చినట్టు తలసీల్దార్ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షుడు వుడేం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా రైతులకు మేలు చేకూరుతుందన్నారు. గత ప్రభుత్వం ధరణితో భూ సమస్యలను పెంచిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గాడిపల్లి శ్రీధర్, దినేష్, నవీన్, భాను, కృష్ణ, బిక్షపతి, విజయ్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు వేధింపులవల్లే కుంటయ్య ఆత్మహత్య

## సెటిల్ మెంట్లకు అడ్డాగా మారిన పోలీసు స్టేషన్లు

## బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్



**అక్షర విజేత, ఆర్మూర్ :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి, పోలీసు స్టేషన్లు సెటిల్ మెంట్లకు అడ్డాగా మారాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు విమర్శించారు. సిరిసిల్లాలో ఆత్మహత్య చేసుకున్న కుంటయ్య కుటుంబాన్ని పరామర్శించి బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కాంగ్రెసు నాయకుడు తన భూమిని కబ్జా చేసుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఉల్టా ఉల్టా తమ బిఆర్ఎస్ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కర్మబోయిన కుంటయ్యపైనే కేసు బనాయించి పోలీసులు వేధించడంతో కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని ఆయన ఆరోపించారు. సివిల్ మ్యాటర్ లలో పోలీసులు తలదూర్చి సెటిల్ మెంట్లు, అరాచకాలు చేయడం వలన సమాజానికి చేటు జరుగుతొందని ఆయన అన్నారు. లోకల్ కాంగ్రెసు నాయకులు పోలీసులకు ఏది చెబితే అది చేయడాన్ని పోలీసులు తమ డ్యూటీగా బావించి, పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డాడు. కుంటయ్య చావుకు కారణమైన పోలీసుల పై చర్యలు తీసుకునే వరకు తను న్యాయ పోరాటం చేస్తానని ఆయన హెచ్చరించారు. కుంటయ్య ఆత్మహత్య చేసుకున్నాడని తెలిసిన వెంటనే బిఆర్ఎస్ నాయకులను పంపి కుంటయ్యను కాపాడుకునేందుకు శాయశక్తులా ప్రయత్నించిన సాధ్యకాలేక పోయిందని ఆయన తెలిపాడు. కుంటయ్య ఇద్దరు పిల్లల, చదువులు వారి పెళ్ళిళ్ళు ఇతర సమస్యలన్నింటిని తనదే బాధ్యత అని, ఆ కుటుంబానికి పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

# భూ సమస్యలు భూభారతితోనే పరిష్కారం

**రైతులు భూభారతి రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి.**
**కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వుడేం తిరుపతిరెడ్డి**




**అక్షర విజేత గజ్వేల్ :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం నరసన్నపేట గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం రోజు భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వుడేం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని,సమస్యలను పరిష్కరించుకోవాలి అని తెలిపారు.ప్రజా పాలనే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని,భూ సమస్యల పరిష్కారానికి భూభారతి ద్వారా రైతులకు మేలు చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ గాడిపల్లి శ్రీధర్,దినేష్,నవీన్,భాను,కృష్ణ,బిక్షపతి,విజయ్,గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ప్రజల పక్షాన నిలబడుతున్న నాయకుడు రాహుల్ గాంధీ
దేశం కోసం ప్రాణత్యాగం చేసింది గాంధీ కుటుంబం
కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం సాధ్యం
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

దేశంలోని సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ ప్రజల పక్షాన నిలబడుతున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయం (రెడ్ హౌస్) లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ అంజద్అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ భారత్ జోడో న్యాయ్ యాత్ర ద్వారా అందరికీ చేరువై అన్ని వర్గాల సమస్యలను తెలుసుకొని తెలంగాణలో కులగణన ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేశారని అన్నారు. భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని, ప్రతిపక్ష నాయకుడుగా, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ ప్రజల పక్షాన నిలుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ,మండల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, సేవాదళ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పార్టీ కోసం పని చేసిన వారికే పదవులు

ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం.



అక్షర విజేత, ఉప్పల్ కాప్రా:

మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ డివిజన్ల వారీగా విస్తృత స్థాయి సమావేశంలో నేతలు కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికే పార్టీ పదవులు దక్కుతాయని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు.పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించి గౌరవించే సంస్కృతి కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథులుగా నియోజకవర్గం కో ఆర్డినేటర్లు పారిజాత నరసింహారెడ్డి, దుర్గం భాస్కర్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు.నియోజకవర్గంలోని పది డివిజన్లకు పార్టీ అధ్యక్షులతో పాటు ఇతర అనుబంధ సంఘాల పదవులను సైతం నియమించడం జరుగుతుందన్నారు.అన్ని రకాల పదవులు కూడా పార్టీ కోసం పని చేసినటువంటి వారిని మాత్రమే గుర్తించి ఇస్తామన్నారు. ఇప్పటికే అన్ని డివిజన్లకు సంబంధించిన పదవుల కోసం పోటాపోటీగా దరఖాస్తులు సమర్పించారన్నారు. కార్యక్రమంలోచెర్లపల్లి,ఉప్పల్,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి ,రజిత పరమేశ్వర్ రెడ్డి ,స్వర్ణరాజ్ శివమణి , ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్,డివిజన్ అధ్యక్షులు బకారం లక్ష్మణ్ ,రఫీక్ ,నాగ శేషు,కాశెట్టి ప్రసాద్ ,కోలేపాక అంజయ్య,కాప్రా సాయి గౌడ్,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,విజయ్,శ్రీకాంత్ గౌడ్,మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ,యూత్కాంగ్రెస్,మహిళాకాంగ్రెస్,ఎస్.సి . సెల్ ,బి.సి. సెల్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవం లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి



అక్షర విజేత, తాండూరు

ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పలుపంచుకోవాలని బిజెపి నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, పేర్కొన్నారు. గురువారం బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం మరియు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మరియు పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

మాట్లాడుతూ ప్రపంచ దేశాలు సైతం ఈనెల 21వ తేదీన యోగ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ అంతర్జాతీయ దినోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని యోగ ఆసనాలు వేస్తూ, ఆరోగ్యగంగా ఉండాలని అన్నారు. పిల్లలు పెద్దలు, మహిళలు, వ్యాపారులు ఈ అంతర్జాతీయ యోగా దినోత్సవం పలు పంచుకోవాలని అన్నారు. అదేవిధంగా తాండూరు ఆర్య వైశాఖ కళ్యాణ మండపంలో మరియు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల మైదానంలో యోగ దినోత్సవాలు జరుగుతున్నాయని ఇందులో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధి,సంక్షేమం జోడేద్దులాపరిగెడుతున్నాం

**అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు.**
**ఇందిరమ్మ ఇండ్లు నిరంతరం ప్రక్రియ.**
**భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం**
**మోతే మండలం విభళాపురం గ్రామం లో ఇందిరమ్మ ఇండ్లు పరిశీలించిన రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**





అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి

రాష్ట్రములో అభివృద్ధి, సంక్షేమం జోడేద్దులా పరిగెడుతున్నాయని రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మోతె మండలం విభళాపురం గ్రామం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి లతో కలిసి రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడినదని ఆర్థిక సమస్య లు ఎదురైనా ప్రజలకి సొంత ఇంటి కల నేరవెర్చాలని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా ఈ సంవత్సరంకి 4.5 లక్షల ఇండ్లు మంజూరు చెసామని, రాబోయే రోజుల్లో మొత్తం 20 లక్షల ఇండ్లు నిర్మించి వచ్చే ఎన్నికల నాటికి ఇండ్లు లేని వారు లేకుండా చేసేందుకు ప్రజా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు నిర్మిస్తుందని ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు.విభళాపురం గ్రామం లో 146 ఇండ్లు మంజూరు చేయగా 74 ఇండ్ల పనులు మొదలు పెట్టి వివిధ దశలలో కొనసాగుతున్నాయని మిగిలిన వారు కుడా త్వరగా పనులు మొదలు పెట్టాలని, ఇందిరమ్మ ఇల్లు పేదవాడికి ఉపయోగ పడేలా ఒక వంట గది, ఒక టాయిలెట్ లతో కలిపి 400-600 చదరపు అడుగుల్లో నిర్మించాలని సూచించారు.బేస్ మెంట్ పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ లెవల్ వరకు గోడలు పూర్తి అవ్వగానే 1 లక్ష, స్లాబ్ పూర్తి అవ్వగానే 2 లక్షలు, మొత్తం ఇల్లు పూర్తి అయి గృహ ప్రవేశం చేసే నాటికి 1 లక్ష రూపాయలు మొత్తం 5 లక్షలు నాలుగు విడతలుగా ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లో డబ్బులు పడతాయని తెలిపారు.ఇది ఆరంభం మాత్రమే అని ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందని ఎవరికీ ఇల్లు రాలేదని అభద్రతకి గురి కాకుండా ఉండాలని సూచించారు.జంపాల పద్మ, జానమ్మ స్లాబ్ లెవల్ గోడలు పూర్తి అయిన ఇండ్లను మంత్రి పరిశీలించి ,రెండు విడతలలో రెండు లక్షలు వచ్చినాయా అని అడగగా ఒక లక్ష వచ్చాయి మరో లక్ష కొరకు ఆన్లైన్ చేశామని సోమవారం లోపు మంజూరు అవుతాయాని అధికారులు మంత్రికి వివరించారు. బెస్ మెంట్ పూర్తి అయినా మాద బిక్షమామ్మ ఇంటిని పరిశీలించి లక్ష రూపాయలు వచ్చాయా అని అడగగా హ వచ్చాయి సార్ అని తెలిపారు. అలాగే స్లాబ్ పూర్తి అయినా పనస శ్రీలత ఇంటిని పరిశీలించి 4 లక్షలు వచ్చాయా అని అడగగా వచ్చాయి సార్ అని సంతోషంగా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకి ఇసుక నాణ్యతతో సరఫరా చేయాలని ఇసుకను దుర్వినియోగం చేయకూడదని సూచించారు.

గత పాలకులు పదేండ్లు ఒక్క ఇల్లు, రేషన్ కార్డు ఇవ్వకుండా కాళేశ్వరం పేరుతో కమిషన్లు తీసుకొని పదేండ్ల కాలంలో 8.19 లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేస్తే మీరు ఎన్నుకున్న ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి పనులు కొనసాగిస్తూ ప్రతి నెల అసలు కొంచెం వడ్డీ కలిపి 6500 కోట్ల రూపాయలు చెల్లిస్తున్నామని తెలిపారు.

గత పాలకులు అహంకారంతో ధరణి పేరుతొ సామాన్య రైతాంగాన్ని ఇబ్బంది పెట్టడంతో ప్రజలు వారిని, ధరణి ని బంగాళఖాతంలో కలిపారని అన్నారు. ధరణి అనే దరిద్రాన్ని తొలిగించుకొని భూ భారతి చట్టం 2025 రైతులకి చుట్టంగా, భూ సమస్యలకి శాశ్వత పరిష్కారం లభించేలా నిపుణులు,అధికారులు, ప్రజల సూచనలతో రూపొందించటం జరిగిందని తెలిపారు.

భూ భారతి చట్టం అమలులో భాగంగా రెవిన్యూ సదస్సుల ద్వారా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అధికారులే ప్రజల వద్దకి వచ్చి సమస్యలు పరిష్కరించేందుకు జూన్ 20 వరకు వస్తున్నారని తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా ప్రతి సమస్య కి పరిష్కారం చూపటం జరుగుతుందని వచ్చే ఆగస్టు 15 నాటికి భూ సమస్య లు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహసీల్దార్లు కూడ రైతు కుటుంబాల నుండి వచ్చినవారు ఉన్నారని, అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి రైతులు ఇబంది పడకుండా పారదర్శకంగా చట్టం అమలుచేయాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా ప్రజల కొరకు సంక్షేమ పనులు ఒక్కోకిటి అమలు చేసుకుంటూ వెళ్తున్నామని ఇప్పుడిప్పుడే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గాడిలో పడుతుందని ఇప్పటికే 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా, 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు వైద్య సేవలు, సన్న బియ్యం పంపిణి, సన్న వడ్లకి 500 బోనస్, 40 శాతం డైట్ ఛార్జిల పెంపు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జిల పెంపు, 200 కోట్లతో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా కింద సాగుకి యోగ్యమైన ప్రతి ఎకరానికి 12,000 చొప్పున 4 లేదా 5 రోజులలో అందరికి అకౌంట్ లో పడతాయని తెలిపారు. పేదవారికి ఉపయోగపడేలా సంక్షేమ పథకాలు ఒక్కోక్కిటి అమలు పర్చుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రజలందరూ మంచిని మంచిగా తీసుకోవాలని, ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నా ప్రభుత్వాన్ని కి ప్రజల మద్దతు, ఆశీస్సులు ఉండాలని కోరినారు.కోదాడ శాసనసభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మొదటిసారీగా విభళాపురం గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు వచ్చాలా 146 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నేడు సుమారుగా ఇండ్ల నిర్మాణ పనులు మొదలు పెట్టిన 74 మంది ఇంటి లబ్ధిదారుల కుటుంబాలకు బట్టలు పెట్టినందుకు ప్రజలందరి తరుపున మంత్రి శ్రీనివాసరెడ్డి కి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డివో వేణు మాధవ రావు, హౌసింగ్ పిడి ధర్మారెడ్డి, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, హౌసింగ్ ఏ ఈ నాగ రత్నమ్మ ,కార్యదర్శి సురేష్

అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఓల్డ్ బోయిన్పల్లి అభివృద్ధికి కీలక అడుగు

డివిజన్ సమస్యలపై కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే, కార్పొరేటర్ నరసింహ



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో, ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఇతర కార్పొరేటర్లతో కలిసి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లోని బోయినీ చెరువు, అస్మత్ పేట్ చెరువు కట్ట పైన ఉన్న ప్రభుత్వ స్థలంలో డంపింగ్ యార్డ్ పక్కన 100 పడకల ప్రభుత్వ దవాఖాన నిర్మించాల్సిన అవసరాన్ని, అలాగే ప్రస్తుతం ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ మరియు బస్తీ దవాఖానకు భవనాల అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా, డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. బోయినీ చెరువును సుందరీకరణ చేయాల్సిన పని వేగవంతంగా చేపట్టాలని కూడా వినతిపత్రం ద్వారా సూచించారు.ఈ వినతిపత్రం ద్వారా ప్రజలకు ఆరోగ్య, విద్య, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో మౌలిక వసతులు మెరుగుపడే అవకాశముందని అభిప్రాయపడ్డారు.

## ప్రతి రోజు యోగా సాధనతో ఆరోగ్యం..

యోగా శిక్షకులు శ్రీనివాస్, స్వప్న. ఐడీఓసీలో దశాబ్ది ఉత్సవాలు...

అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



నిత్యం యోగా సాధనతో ఆరోగ్యంగా ఉంటారని ఆయుష్, యునాని, డిస్పెన్సరీ యోగా శిక్షకులు బీ. శ్రీనివాస్, టీ. స్వప్న పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగ దశాబ్ది ఉత్సవాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఉదయం కామన్ యోగా ప్రోటోకాల్ పై జిల్లా అధికారులు, సిబ్బందికి ఆయుష్ యునాని డిస్పెన్సరీ యోగా శిక్షకులు బి. శ్రీనివాస్, టి. స్వప్న యోగ ఆసనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యోగా ఆసనాలు, ప్రాణాయామం ముద్రలు ధ్యానము తదితర అంశాలపై వివరిస్తూ యోగా చేయించారు. ప్రతి రోజు యోగా చేయడం వలన కలిగే లాభాలు, ఆరోగ్యం, ఆనందం ఎలా పొందవచ్చు వంటి వివరాలు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రామ్ రెడ్డి, ఆయుష్ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ శశిప్రభ, డాక్టర్ సౌమిని, డాక్టర్ శ్వేత, డాక్టర్ స్వరూప, డాక్టర్ కళ్యాణి, డీపీఎం తిరుపతి, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోడెలను నిత్యం పర్యవేక్షిస్తూ, సంరక్షించాలి

జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి...
గోశాలలకు ఎంపిక చేసిన సిబ్బందికి అవగాహన సదస్సు...

అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన రెండు గోశాలలోని కోడెలను నూతనంగా ఎంపిక చేసిన సిబ్బంది వాటిని నిత్యం పర్యవేక్షిస్తూ సంరక్షించాలని జిల్లా పశు వైద్యాధికారి రవీందర్ రెడ్డి సూచించారు. వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ గోశాల, ఆలయానికి సమీపంలోని కట్టకింద గోశాలలో పనిచేసేందుకు ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసి అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వారిలో నుంచి పలువురిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా పశువైద్యాధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పనాధికారి రాఘవేందర్ గురువారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయా గోశాలలో నియామకమైన సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శ్రీధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కోడెలు, ఆవుల సంరక్షణపై వివరించారు. ప్రతి రోజు జీవాలకు పచ్చి గడ్డి, ఎండు గడ్డి, దాణా మూడు సార్లు ఇవ్వాల్సి ఉంటుందని, వాటికి నిత్యం పరిశుభ్రమైన నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. జీవాలు ఉండే పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. అలాగే వాటి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ గోశాలలోని పశువైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. గోశాలలో పశు వైద్యాధికారి, సహాయకులు, అటెండర్ తదితరులు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. గోశాలలోని జీవాలకు సీజనల్ గా అన్ని టీకాలు వేసేలా చూసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క సిబ్బంది బాధ్యతగా తమ విధులు నిర్వర్తించి జీవాలను సంరక్షించాలని స్పష్టం చేశారు.

## మద్యం మత్తులో తన బండికె నిప్పు అంటించిన యువకుడు

అక్షర విజేత మల్యాల కొండగట్టు



మల్యాల మండలం రాజారం గ్రామానికి చెందిన సలీం అనే యువకుడు గురువారం మద్యం మత్తులో తన బైక్ పై పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు.గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.బ్లూ కోర్టు సిబ్బంది సురేష్,నర్సింగరావు లు, ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలు ఆర్పారు. ఎలాంటి ప్రమాదం జరగలేదు.

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి




## విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి- డి హెచ్ పి ఎస్

**అక్షర విజేత కాప్రా:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం కాప్రా మున్సిపాలిటీ పరిధిలోని ఈసీఐఎల్ సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ నేతలు మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలని,ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డి హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కె యేసు రత్నం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్) మల్కాజ్గిరి మేడ్చల్ జిల్లా జిల్లా 2 వ మహా సభల సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కె యేసు రత్నం జెండా ఆవిష్కరించారు. ఈసీఎల్ సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం గాలం లక్ష్మీనారాయణ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశం ముఖ్యఅతిథిగా హాజరైన దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. రాజ్యాంగన్ని రద్దు చేసి మణుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రయివేట్ రంగం లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి పథకాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని అన్నారురాష్ట్ర అధ్యక్షులు కే యేసు రత్నం మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారలోకి వచ్చి 18 నెలలు అవుతున్న చేవెళ్ల డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ గురుకులాలను రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాల విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సైతం విద్యాక చట్టం అమలుపై ప్రభుత్వం చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.దళిత హక్కుల పోరాట సమితి రెండవ రాష్ట్ర మహాసభలు జులై 7, 8 తేదీల్లో పి ఆర్ ఆర్ ఏ సి కన్వెన్షన్ , హంటర్ రోడ్ వరంగల్ లో జరగనున్నాయి ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధులు పాల్గొన్నారు జరగనున్నాయి. ఈ సమావేశంలో కే సాదేవ్, వై ఉషాశ్రీ , నర్సింగరావు, సాయిలు, బొట్టు రమేష్, మహేష్, సదానందం, రజిని, కోమల తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:**

ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని భోదాపురం గ్రామపంచాయతీ పరిధిలో అలు బాకా పంచాయతీ మరియు బోధపురం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ యువ.నాయకుడు జూడో యాత్ర రథసారథి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముందుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కారం. వీర్రాజు. చేతుల మీదుగా కేక్ కటింగ్ చేయించారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు . అనంతరం. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు . లక్ష్మణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం రేవంత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రైతు భరోసా, ఒంటరి మహిళలకు, వికలాంగులకు, అలాగే ఇందిరమ్మ గృహలక్ష్మి, , ఇలా ఎన్నో పథకాలను, అమలు చేస్తున్న నాయకుడు మా సీఎం రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. అలాగే రాబోయే రోజులలో ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడల పోరాడి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కారం వీర్రాజు, కంతి పోతురాజు, సుంకరి నానాజీ, సుంకరి నాగబాబు, పూజారి సమ్మయ్య, , పొడెం సత్తిబాబు, మాణిక్యాలరావు, కంతి గణపతి ,మజ్జ వెంకటేష్. మడకం వెంకటేష,పోడెం నవజీవన్, కోర్స ధని కుమార్, కొరస నాగేంద్ర కుమార్, తదితరులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# జేష్ఠ బహుళ అష్టమి నవమి పురస్కరించుకొని శ్రీ గురు పీఠంలో ప్రత్యేక పూజలు!

## గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం శివకుమార్ గౌడ్!!





**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు శ్రీ శషిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురుదేవులు ఆశీస్సులు పొందారు ఈ సందర్భంగా, కొడకంచి సుదర్శన్ గౌడ్,శ్రీమతి ఝాన్సీ దంపతులు, శ్రీ గురుపిఠంలో జరిగే ప్రతి గురువారం అన్నప్రసాదనకు సరిపోయే బియ్యాన్ని శాశ్వతంగా వారి అమ్మానాన్నల పేరు మీద ఇవ్వనున్నట్లుగా ప్రకటించారు, ఈరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గూడూరు గ్రామానికి చెందిన శెట్టిపల్లి బిక్షపతి వచ్చే పౌర్ణమి రోజు బిక్షపతి భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు శెట్టిపల్లి అంజయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ వారి దంపతులు అన్న ప్రసాద్ చేయడానికి నిర్ణయించారు అదేవిధంగా శ్రీ శెట్టిపల్లి బిక్షపతి శ్రీమతి భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు శెట్టిపల్లి అంజయ్య గౌడ్ మరియు శ్రీనివాస్ గౌడ్ లో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో భక్తులు విరాళాలు సమర్పించే ఒక్కొక్కటి 9500 విలువగల హుండీలను బహుకరించారు. శ్రీ కొడకన్తి సుదర్శన్ గౌడ్ దంపతులకు, శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ మరియు భూ లక్ష్మమ్మ దంపతులు వారి కుమారులు అంజయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ దంపతులకు శ్రీ దత్తాత్రేయ మహాస్వామి గురుపరంపరుల మరియు శ్రీ పిరిడి సాయిబాబా యొక్క ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని వారికి ఆయురారోగ్యాలు సుఖసంతోషాలు లభించాలని . ఆ గురుదేవులను శ్రీ గురు పీఠం చాచబుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు అన్నారు.

# ముదిమాణిక్యంలో భూభారతి రెవెన్యూ సదస్సు



**అక్షర విజేత:చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో గురువారం తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చాలా ఏళ్లుగా భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయారని,భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం 2025ను తీసుకువచ్చిందని భూ సమస్యలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని, రెవెన్యూ సదస్సుల అనంతరం మీ సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తహసిల్దార్ సూచించారు.భూభారతి రెవెన్యూ సదస్సులు అనంతరం రైతులు ఇచ్చిన దరఖాస్తులను స్వీకరించారు ముదిమాణిక్యం లో 59 దరఖాస్తులు అందినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.రెవెన్యూ బృందం సహకారంతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతుబుద్దీన్,ఆర్ఐలు అరుణ్ కుమార్,తారా దేవి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే విజ్ఞానం.. వికాసం..

ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ...



**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చదువుతోనే విజ్ఞానం, వికాసం లభిస్తాయని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం జాతీయ పఠన దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలని వేములవాడలో విద్యార్థులతో గ్రంథాలయ పుస్తకాలను పఠనం చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ శరీరానికి వ్యాయామం ఎంత అవసరమో మనసుకు చదువు కూడా అంతే అవసరం అని, చదవడం వల్ల మెదడు సామర్థ్యం, పనితీరు మెరుగుపడుతుందని అన్నారు. ఇంటర్నెట్ ఆధిపత్యం ఉన్న నేటి కాలంలో ప్రజల్లో చదివే అలవాటును ప్రోత్సహించడానికి అక్షరాస్యత, పుస్తకాల ప్రాధాన్యం గురించి అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూన్ 19 న, జాతీయ పఠన దినోత్సవం జరుపుకుంటామని, కేరళ గ్రంథాలయ, అక్షరాస్యత ఉద్యమ పితామహుడు పుతువాయిల్ నారాయణ పనికర్ ( ఉపాధ్యాయుడు) గౌరవార్థం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. దేశంలో అక్షరాస్యత, విద్యను ప్రోత్సహించడానికి తన జీవితాన్ని అంకితం చేశాడని, వ్యక్తులు సమాజం అభివృద్ధిని, పురోగతిని సాధించాలంటే పుస్తకాల ద్వారా విద్యను పొందడం చాలా అవసరమని దానికోసం 1945 లో కేరళ లో తొలి ప్రజా గ్రంథాలయాన్ని పనికర్ స్థాపించారని అన్నారు. చదవడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత మెరుగుపడుతుందని, కొత్త సమాచారం కొత్త జ్ఞాపకాలను సృష్టిస్తుందని, కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుస్తుందని అన్నారు. పుస్తక పఠనం వల్ల టీవీ కి దూరంగా ఉండటం తోపాటు మానసిక, శారీరక ప్రశాంతత కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు దుర్శేటి లక్ష్మీనారాయణ, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం గాంధీలదే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

ఘనంగా భావిభారత ప్రధాని రాహుల్ జీ జన్మదినం వేడుకలు తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో వేడుకలు



**అక్షర విజేత మహేశ్వరం**

దేశం కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబం గాంధీలదేనని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.ఇందిరమ్మ, రాజీవ్ గాంధీల వారసుడు, భావిభారత ప్రధానమంత్రి రాహుల్ గాంధీ, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేఎల్ఆర్,సూచన మేరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో రక్తదానం చేశారు.తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి... కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు.రాష్ట్రంలోనే కాదు... దేశంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే... ప్రతీ పేదవాడికి సంక్షేమ పథకాలు అందుతాయని కిచ్చెన్న అన్నారు.బీజేపీ హయాంలో కేవలం కార్పొరేట్ వ్యవస్థలే బాగుపడుతున్నాయని... బీదవాళ్లకు ఎలాంటి సహాయం, అభివృద్ధి ఫలాలు అందటం లేదని లక్ష్మారెడ్డి గుర్తు చేశారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, కులగణన చేసి దేశానికే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి,ఆదర్శంగా నిలిచారని కేఎల్ఆర్,అన్నారు.

కాంగ్రెస్, రాహుల్ గాంధీతోనే దేశానికి సామాజిక న్యాయం అన్ని రంగాల్లో, అన్ని వర్గాలకు జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని జైకాంగ్రెస్, జైరాహుల్, జైరేవంత్, జైకేఎల్ఆర్ అంటూ నినాదాలు చేశారు.

# ప్రైవేట్ పాఠశాలల అధిక ఫీజులపై చర్యలు తీసుకోవాలి.

సిపిఎం కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ డిమాండ్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మలుచుకొని విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం ప్రైవేట్ పాఠశాలలు మోపుతున్నాయని సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని పట్టణ పార్టీ కార్యాలయంలో జరిగిన వన్ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలు అనేక కోచింగ్ సెంటర్ల పేరుతోటి నవోదయ గురుకులం సైనిక్ పేర్లతోటి ఓలంపియాడ్, ఐపీఎల్, గ్లోబల్, ఐపీఎల్ ఇంటర్నేషనల్ సీబీఎస్సీ గ్లోబల్స్ అనే ఆకర్షణీయమైన పేర్లతో మాయ చేస్తూ, యూకేజీ నుండి పదవ తరగతి వరకు విద్యార్థుల నుంచి పుస్తకాలు, టై,బెల్ట్లు, డ్రెస్లు, మరెన్నో పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు. కొంతమంది యాజమానులు డొనేషన్ పేరిట నర్సరీ నుండి పదో తరగతి వరకు రూ.1,50,000 వరకు వసూలు చేస్తున్నారని, ఇది తల్లిదండ్రులపై తీవ్ర భారం పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య హక్కు చట్టం ప్రకారం నిబంధనల ప్రకారం ప్రతి ప్రైవేటు పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉచితంగా కనీసం 25% సీట్లు ఇవ్వాల్సిన నిబంధనను అన్ని ప్రైవేట్ పాఠశాలలు తప్పకుండా పాటించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు.జిల్లా విద్యా అధికారులు అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై తక్షణమే స్పందించి సంబంధిత యాజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు మామిడి పుల్లయ్య, అర్వపల్లి లింగయ్య, కప్పల సత్యం, మాధగోని మల్లేష్, ఒట్టే ఎర్రయ్య, శశిరేఖ, జయమ్మ, పిట్టల రాణి పాల్గొన్నారు.

## ప్రదాత బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కి పలు ఆహ్వానాలు,వినతులు



అక్షర విజేత, కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పలు ఆహ్వానాలు, వినతి పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ.ప్రజా సంక్షేమమే పరమావధిగా, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామని, నియోజకవర్గ ప్రజలు ఏ సమస్యలున్నా తనను కలవవచ్చని అన్నారు.

## పారిశుద్ధ్యం సమస్యను వెంటనే పరిష్కరించాలి



అక్షర విజేత గజ్వేల్:

మర్కూక్ మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గత వారం రోజుల నుండి చెత్త బండి రాకపోవడంతో గ్రామస్తులు చెత్తను ఎక్కడ ఖాళీ స్థలం ఉంటే అక్కడ వేస్తున్నారు.అలా వేయడంతో ఇటీవల వర్షాలు రావడంతో చెత్త మొత్తం తడిచి చెత్త పైన ఈగలు దోమలు వాలుతున్నాయని,అలాగే చెత్త ఉన్న చోట కుక్కల బీభత్సం ఎక్కువయ్యాయి అది గమనించినా గ్రామస్తులు ఎన్నిసార్లు పంచాయతీ కార్యదర్శి కి చెప్పినా గానీ తను మాత్రం చెత్త బండిని పంపించడం లేదంటూ గ్రామస్తులు అంటున్నారు. చెత్త మొత్తం మురిగిపోయి గ్రామ ప్రజలు దోమల బారిన పడే అవకాశం ఉందని,గ్రామంలోని ప్రజలు అనారోగ్యంతో గురై అవకాశం ఉందని వాపోతున్నారు.ఇంతకుముందు సర్పంచ్లు ఉన్న సమయంలో ప్రతి రోజు చెత్త బండి వస్తూ ఉండేదని,ప్రస్తుతం గ్రామంలో సర్పంచ్ పదవి కాలం ముగిసిందని అప్పటినుండి గ్రామంలో ప్రత్యేక అధికారి పాలన కొనసాగుతుందని,ప్రత్యేక అధికారులు వచ్చినప్పటి నుండి గ్రామంలోని సమస్యలు ఎక్కువ అవుతున్నాయి కానీ సమస్యలు పరిష్కారం అవడం లేదని గ్రామ ప్రజలు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గ్రామంలోని పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను గ్రామ ప్రజలు కోరారు.ల

## నిరుపేదల కళ్ళల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం - ఓడితెల ప్రణవ్ బాబు

కమలాపూర్ కాసీంపల్లి లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ
సొతం ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం



అక్షర విజేత కమలాపూర్ :

కమలాపూర్ మండల కేంద్రం లోని కాసీంపల్లి లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలకు భూమి పూజ చేసిన అనంతరం ఓడితెల ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాం లో పేదలకు ఎవ్వరికీ అన్యాయం జరగకుండా అందరికీ సమ న్యాయం జరిగే విధంగా ప్రజా పాలన అందించే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. కమలాపూర్ లోని కాశీంపల్లి లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలు అందజేస్తూ వారికి అభినందనలు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ సందర్భంగా మాట్లాడుతూ సొంత ఇంటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాకారం అయిందని కాంగ్రెస్ ప్రభుత్వానికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితెల ప్రణవ్ బాబుకి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పేదల కళ్ళల్లో సంతోషం నింపాలనే ఏకైక ధ్యేయంతో పనిచేస్తున్నాడని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంతకాలం ప్రజా సంక్షేమం కోసమే పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి తీరుతామని ప్రజలు కొంత ఓపిక పట్టాలని ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందుతాయని అయినా ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుండపు చరణ్ పటేల్, ఆ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా,, మౌటం కుమారస్వామి, నాయకులు పోడేటి బిక్షపతి, వాసాల శ్రీనివాస్,బాలసాని రమేష్, అంకుష్ తదితరులు, నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు..



# నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

**తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై నాన్ బెయిలబుల్ వారెంట్లను అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది కృషి చేయాలి**
**జిల్లా వ్యాప్తంగా ప్రతి శుక్రవారం సాయంత్రం 06 నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు...**
**మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు, జరిమానాలు తప్పవు...**
**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే...**



అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :

నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎస్పీ మహేష్ బి. గితే సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులలో త్వరగా పరిశోధన పూర్తి చేసి చార్జిషీట్ దాఖలు చేయాలని పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఓపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి, కేసులు చేదించాలని, రౌడీ, హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంచాలని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించి హిస్టరీ షీట్స్ ఓపెన్ చేయాలని అధికారులను ఆదేశించారు.

**నిందితులపై నాన్ బెయిలబుల్ వారెంట్లు పకడ్బందీగా జారీ చేయాలి..**

ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు, సిబ్బంది అందరూ కృషి చేయాలని సూచించారు. నాన్ బెయిలబుల్ వారెంట్లను త్వరగా ఎగ్జిక్యూట్ చేయడం వల్ల కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగుటకు ఆస్కారం ఉంటుందని అన్నారు.

**జిల్లా వ్యాప్తంగా ముమ్మర డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తరుపున ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ప్రతి శుక్రవారం సాయంత్రం 06 గంటల నుండి 08 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతుదని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు జరిమానలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ లు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రికి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





అక్షర విజేత... మక్తల్

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మక్తల్ నియోజకవర్గం నర్వ మండలానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక పాడి పరిశ్రమ అభివృద్ధి మత్స్య క్రీడలు యువజనుల శాఖ మంత్రివర్యులు డా" వాకిటి శ్రీహరి గకి ఘనంగా డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికిన నర్వ మండల కాంగ్రెస్ శ్రేణులు నర్వ మండల కేంద్రంలోని స్థానిక ఆంజనేయ స్వామి, రామాలయం గుల్లో మొదట పూజలు నిర్వహించి అనంతరం ర్యాలీగా బయలుదేరి వాల్మీకి మహర్షి గారికి, జాతిపిత మహాత్మా గాంధీ గారికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మంత్రివర్యులు,అనంతరం ర్యాలీగా బయలుదేరి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోనర్వ మండలనికి చెందిన 152 మందికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను, 11 మంది కి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మంత్రివర్యులు ఇక్కడ మీ ముందు నిలబడి మాట్లాడుతున్న అంటే నన్ను ఎమ్మెల్యేగా గెలిపించేటందుకు పనిచేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు నాయకులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు నేను మంత్రిగా మీ ముందు నిలబడ్డాను అంటే అది మీ పుణ్యమే అని ఈ సందర్భంగా మంత్రి అన్నారు.

ఇట్టి కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ జెడ్పిసిఓ , నర్వ మండల ఎంపీడీవో ఎమ్మార్వో, పలు శాఖల అధికారులు మరియు నర్వ, మరికల్ మండలాల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రైతు ప్రభుత్వంలో అన్నదాతలకు అన్యాయం జరగదు కేఎల్ఆర్

**మహేశ్వరం మండంలో ప్రతీ రైతుకు భరోసా ఇచ్చేలా కృషి**
**విపక్షాల రాజకీయ రాద్ధాంతాన్ని కర్షకులు నమ్మొద్దు కిచ్చన్న లక్ష్మారెడ్డి**
**వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లిన కిచ్చన్న లక్ష్మారెడ్డి**



అక్షర విజేత మహేశ్వరం

వ్యవసాయం చేసే ప్రతీ అన్నదాతకు రైతుభరోసా అందేలా కృషి చేస్తానని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,హామీ ఇచ్చారు.కందుకూరు, మహేశ్వరం మండలాలను అర్బన్ ప్రాంతాలుగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు.

తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి ప్రతీ రైతుకు భరోసా డబ్బులు అందేలా చూస్తానని లక్ష్మారెడ్డి అన్నారు.మహేశ్వరం మార్కెట్ కమిటీ సభ్యులు కిచ్చెన్నగారి దృష్టికి తీసుకురావటంతో...

వెంటనే సంబంధిత వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి సమస్యను తీసుకెళ్లారు కేఎల్ఆర్.అర్బన్ ప్రాంతంలో భూములున్న రైతులందరికీ ఇవ్వాలని కోరుతానని కిచ్చెన్న చెప్పారు.మహేశ్వరం మండలంలో 12వేల 978 ఎకరాలు, కందుకూర్ లో కొంత భూమి, బాలాపూర్ మండలంలో 3వేల ఎకరాలను అర్బన్ ప్రాంతంగా గుర్తించటం వల్ల భరోసా ఆగిందన్నారు.అర్బన్ ప్రాంతంలో సైతం సీజన్ బట్టి పంటలు, మామిడి, జామ, కూరగాయలు, పండ్ల తోటల రైతులకు ఇబ్బందులు లేకుండా తప్పకుండా రైతు భరోసా, బీమా, సబ్సిడీలు అందేలా కృషి చేస్తానని కేఎల్ఆర్ అన్నదాతలకు భరోసా ఇచ్చారు.రైతు ప్రభుత్వంలో ఏ ఒక్కకర్షకుడికి అన్యాయం జరగదన్నారు.విపక్షాల రాజకీయ రాద్ధాంతాన్ని ఎవరూ పట్టించుకోవద్దని కిచ్చెన్న తెలిపారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమానికి హాజరైన జాలే నరసింహారెడ్డి



అక్షరవిజేత, దేవరకొండ

నేడు చందంపేట మండలంలోని పాత తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన వరిమల్ల లింగమ్మ కాశయ్య కుమార్తె కుమారుడు మమత యశ్వంత్ ల హస్తినాపురం ఇంద్రప్రస్థ కాలనీ కమిటీ హాల్లో జరిగిన నూతన పట్టు వస్త్రాలంకరణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మన ప్రియతమ నాయకులు జాలే నరసింహారెడ్డి పీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పార్వతీ చందు నాయక్, మాజీ ఉప సర్పంచ్ యాదయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ, అనిల్, గోవర్ధన్, అంజయ్య, శ్రీను, మురళీ, అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతంలో పెట్రోల్ బంక్ నెలకొల్పటం అభినందనీయం ఎమ్మెల్యే జారె



అక్షర విజేత ములకలపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం జగన్నాధపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హెచ్ పి పెట్రోల్ బంక్‌ను అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు ఈ పెట్రోల్ బంక్ ద్వారా జగన్నాధపురం మరియు పరిసర గ్రామాల ప్రజలకు సులభంగా పెట్రోల్ డీజిల్ అందుబాటులోకి వస్తుందన్నారు. రైతులు వాహనదారులకు నాణ్యమైన ఇంధనాన్ని సరఫరా చేసి వారి మన్ననలు పొందాలన్నారు గ్రామీణ ప్రాంతంలో పెట్రోల్ బంక్ నెలకొల్పటం అభినందనీయమని స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని యాజమాన్యానికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## రక్తదానం చేసేందుకు భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు

**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుభాన్ యాదవ్, ఆధ్వర్యంలో భావి భారత ప్రధానమంత్రి, ఎంపీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన రక్తదానం కార్యక్రమం పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపిసిసి సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పుట్టినరోజు సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా హస్తం పార్టీ నేతలు తరలి వచ్చి రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చారు అని అన్నారు. 2004,2009 రెండు పర్యాయాలు ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీ,కి దక్కుతుందన్నారు.

దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు “భారత్ జోడో యాత్ర” పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ,మాత్రమే నన్నారు.

భారత దేశ ప్రజలను ఏకం చేయడం వారి సమస్యలను వినడం లక్ష్యంగా పెట్టుకొని యాత్రను విజయవంతం చేసుకుని, కోట్ల మంది గుండెల్లో ధైర్యం అనే జెండాను నాటి అండగా నిలుస్తున్న భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,యువ కిశోరుడు,రాహుల్ గాంధీ మాత్రమే అని అన్నారు. ఈ దేశంలోని



చదువుకున్న నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగం,రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య, నియోజకవర్గం ఎస్సీ సెల్ చైర్మన్ శ్రీధర్, ఏఎంసి డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, యువజన నాయకులు దంతోజు నరసింహ చారి, సామిడి చరణ్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు సమత, అరుణ, యాదిరెడ్డి,వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా భావిభారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజక వర్గం కందుకూరు మండలం కేఎల్ఆర్ ,అన్న ఆదేశాల మేరకు కందుకూరు మండల యూత్ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నేడు ప్రీయతమ నాయకుడు కందుకూరు చౌరస్తాలో రాహుల్ గాంధీ, జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, అఫ్జల్ బైగ గుండ్ర సుధాకర్ రెడ్డి రామ్ రెడ్డి,సంజీవరెడ్డి,శేఖర్ గౌడ్, పాండురంగారెడ్డి ప్రశాంత్ కుమార్ విష్ణువర్ధన్ రెడ్డి ఏగ్గిడి కృష్ణ శేఖర్ కృష్ణ మోటి రమేష్ గాదె కుమార్, జగదీష్ నిరంజన్ శ్రీనివాస్ గౌడ్ ఫయాజ్ ప్రవీణ్ రాజేష్ మహేందర్, కార్యకర్తలకు పాల్గొనరు, జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి

# సమస్యల వలయాల్లో సరస్వతీ నిలయాలు

**పాఠశాలలు ప్రారంభమైన అందుబాటులోకి రాని నూతన తరగతి గదులు, డైనింగ్ హాల్, శౌచాలయాలు.**
**ప్రభుత్వ పాఠశాలలోని అసంపూర్తి నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి**
**అసంపూర్తి తరగతి గదుల నిర్మాణాలతో విద్యార్థులకు తప్పని ఇక్కట్లు.**



**అక్షర విజేత... మక్తల్**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మఖ్తల్ శాఖ ఆధ్వర్యంలో విజయం ఎంఈఓ కి సమస్యల వినతి పత్రం అందజేత. ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వినయ్ కుమార్ మాట్లాడుతూ మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు విద్యార్థుల ఆదరణ పెరుగుతున వారికి కనీస మౌలిక వసతులు లాంటి అదనపు తరగతి గదులు,డైనింగ్ హాల్, టాయిలెట్స్ వంటివి మాత్రం ఇంకా దురగనే ఉన్నాయి. 2 సంవత్సరాలు పైగా పాఠశాలలో నిర్మాణాలను ఇంకా పూర్తి చేయలేదు. ఈ విషయమై పలు మార్లు విద్యార్థి పరిషత్ నాయకులు ప్రధాన ఉపాధ్యాయులకు విన్నవించగా కాంట్రాక్టర్ లా నిర్లక్ష్యం అంటూ బదులిస్తున్నారు. పాఠశాలలకు ప్రధాన ఉపాధ్యాయులు మారారు కానీ పాఠశాలలోని సదుపాయాలు మాత్రం మారలేదు. గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు శ్రేయసు కొరకు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో విద్యార్థుల సమస్యల పట్ల తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నవీన్, నిఖిల్, సాయి రామ్, సందీప్,నాని, నిహాల్ తదితరులు పాల్గొన్నారు.

# నేటితోముగియనున్నరెవెన్యూ సదస్సులు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

ఎర్రుపాలెం మండల కేంద్రమైన రైతు వేదిక లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో భాగంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి పాల్గొని అక్కడ పరిస్థితులను పరిశీలించారు. గురువారం నిర్వహించిన ఈ సదస్సులో రైతన్నలు అధిక సంఖ్యలో పాల్గొని తమ సమస్యలతో కూడిన వినతి పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు ముఖ్య అతిథిగా విచ్చేసి భూభారతి చట్టం ద్వారా అనేక సమస్యలు పరిష్కరించేందుకు చక్కటి అవకాశమని పేర్కొన్నారు. పలు గ్రామాల నుంచి వచ్చిన అర్జీలు ఎర్రుపాలెం నుండి 88 త్రిపురారం నుండి 14 కేసిరెడ్డిపల్లి నుండి18 సకునావీడు నుంచి 17 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ ఉషా శారద తెలిపారు. కార్యక్రమంలో ఆర్ ఐ సంగపు రవికుమార్, రెవెన్యూ సిబ్బంది,మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుడేటి బాబురావు,మీడియా ఇన్చార్జి మల్లెల లక్ష్మణరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ షేక్ ఇస్మాయిల్, ఆత్మ కమిటీ డైరెక్టర్ వెంకట నరసయ్య , ఎర్రుపాలెం సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, బుర్ర వెంకటనారాయణ,యూత్ నాయకులు సూరంశెట్టి రాజేష్, గ్రామ రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు




**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**

చందుర్తి మండలం మర్రిగడ్డ ఎక్స్ రోడ్ వద్ద గురువారం చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా పలువురుపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు. అలాగే వాహన పత్రాలు లేని యజమానులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రోడ్డు ప్రమాద నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ప్రతి వాహన దారుడు విధిగా హెల్మెట్ ధరించాలని, అలాగే తమవెంట సంబంధిత వాహన పత్రాలు ఉంచుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా తప్పదని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# క్యూబా కాలనీవాసులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం**

మహేశ్వరం నియోజకవర్గంలోని జల్పల్లి మునిసిపాలిటీ పరిధిలోని క్యూబా కాలనీలో ఎన్నేళ్లుగా నివసిస్తూ తాము నిర్మించుకున్న ఇళ్లపై భయాందోళనలో ఉన్న నివాసితులకు మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, అండగా నిలిచారు. ఇటీవల హైడ్రా అధికారులు కొందరు కాలనీవాసులకు ఇచ్చిన నోటీసులపై స్పందించిన ఆమె, స్వయంగా క్యూబా కాలనికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీవాసుల ఆందోళనను సమీక్షించిన ఎమ్మెల్యే “ఇవాళ కష్టపడి ఒక్కొక్క రూపాయి కూడబెట్టి నిర్మించుకున్న ఇళ్లు వీరికి జీవనాధారంగా మారాయి. వీళ్లు అక్రమంగా భూమిని ఆక్రమించినవారు కారు. రెక్కాడితే డొక్కాడే జీవితం గడిపే సామాన్య ప్రజల ఇళ్లు కూల్చేయడం అన్యాయం. ఈ చర్యలు మానుకోవాలి” అని హైడ్రా చర్యలను ఖండించారు. తదనంతరం ఎమ్మార్వోతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ఆమె, కాలనీవాసులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. ప్రజలు గుండె నొప్పితో నివసించకుండా భరోసాతో ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ఇకపై స్థానికుల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామనిఆమె భరోసా ఇచ్చారు. అనంతరం జల్పల్లి మునిసిపాలిటీ 28వ డివిజన్‌లో నూతనంగా నిర్మించిన సిసి రోడ్ పనులను కూడా ఆమె పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ పాలనలో నాట్లప్పుడు!

**కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడు రైతుబంధు.!!**
**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.!!**



**అక్షర విజేత ,శివంపేట.**

శివంపేటమండల కేంద్రంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సమస్యలు ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మభ్యపెట్టి రైతులకు అరకోర రైతు భరోసా వేయడం జరుగుతుంది అని ప్రోటోకాల్ లేకుండానే ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ముగ్గులు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే పాల్గొని రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు అని అలాగే ఇందిరమ్మ ఇల్లు 60 గజాలకు మించకుండా తగ్గకుండా , గోడల పైనే స్లాప్ వేయాలని నియమ నిబంధనలు పెట్టి పేద ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్నారు. ఎలక్షన్ సమయంలో 420 హామీలు ఆరు గ్యారెంటీలు చెప్పడం జరిగింది, కానీ ఏ ఒక్క పథకాలు హామీలు గ్యారెంటీ ఇవ్వడం లేదు. వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం 2500 , యువ మహిళకు స్కూటీలు ఇస్తానని చెప్పి మోసం చేశారు అనిఈ పథకాలు తుంగల తోకడం ఈ పథకాల గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరంగా ఉంది అని అన్నారు. విద్యార్థులకు గురుకులాల్లో స్కూళ్లలో ప్రారంభమై వారం రోజులైనా ఇప్పటివరకు సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు కారంతో తింటున్న పరిస్థితి వచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్యారంటీలను గుర్తుపెట్టుకుని స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని శివంపేట మండల తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కీసర ప్రధాన చౌరస్తాలో రైతుల ధర్నా



**అక్షర విజేత,కీసర**

మేడ్చల్ జిల్లా కీసర మండలం కీసర చౌరస్తాలో రైతు భరోసా నిధులు రాలేదని ధర్నా చేపట్టారు. మూడు చింతలపల్లి మండలంలోని రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేశారు. మిగతా మండలాల్లోని రైతులకు నిధులు విడుదల చేయకపోవడం పై రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . మరియు మేడ్చల్ మేడిపల్లి కీసర ఘట్కేసర్ మండలాల్లోని రైతులకు రైతు భరోసా లబ్ధి నుండి వెలివేసారని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా రైతులకు రైతు భరోసా నిధులు విడుదల చేయకపోవడంపై ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇది ఇలానే జరుగుతే రైతులు పెద్ద ఎత్తున ధర్నాలు చేయడం జరుగుతుందని రైతుల ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# పేరుకపోయిన కాలువను పూడిక తీయడం

**మున్సిపల్ కమిషనర్ శంకర్ ఆధ్వర్యంలో**

**అక్షర విజేత... మక్తల్**



మక్తల్ మున్సిపల్ మూడవ వార్డ్ పరిధిలో కమిషనర్ శంకర్ నాయక్ ఆదేశాల మేరకు 3వ వార్డ్ పరిధి లో నాలుగు కాలనీల నుండి వచ్చే వరద పారుతున్నా ప్రధానమైన కాలువ లో పేరుకుపోయిన పూడిక ను యుద్ధ ప్రాతిపదికన జెసిబి ద్వారా పూడిక తీయడం జరిగింది. వర్షాకాల సీజన్ ఉండటం చేత 3వ వార్డ్ ప్రజల అభ్యర్థన మేరకు తక్షణమే స్పందించిన మున్సిపల్ కమిషన్ శంకర్ నాయక్ జె సి బి, ను ఏర్పాటు చేసి పూడిక తీయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ శంకర్ నాయక్ గారు,అధికారి మచెందర్,మున్సిపల్ కార్మికులు బాలు బండారి,మహేష్ కుమార్ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు తదితరుల పర్యవేక్షణ లో జరిగింది.

# ఎం.ఎల్.టి సబ్జెక్ట్ బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ కావలెను

**అక్షర విజేత నర్సింహులపేట**



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రంలోని కే.జీ.బీ.వీ విద్యాలయం నందు 2025- 2026 విద్యా సంవత్సరం నుండి నూతనంగా ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సుల్ని ప్రారంభించబడినవి. అందులో ఎం.ఎల్.టి కోర్స్ ని ప్రారంభించారు. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎం.ఎల్. టి )బోధించుటకు గెస్ట్ ఫ్యాకల్టీ గా ఒక ఖాళీ కలదు, మహబూబాబాద్ జిల్లాలో ఉన్న అర్హత కలిగిన ఔత్సాహిక మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరడమైనది. అర్హతలు :పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో బయో కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, ఎమ్మెస్సీ జెనెటిక్స్, ఎంబిబిఎస్, పిజిడి క్లినికల్ బయో కెమిస్ట్రీ, ఎండి పాథాలజీ, బిహెచ్ఎంఎస్ మొదలగు అర్హతలు. మహిళ అభ్యర్థులు మహబూబాబాద్ జిల్లా నుండి ఎవరైనా సరే కేజీబీవి నర్సింహులపేట లో ఉన్న ఒక(1) వేకెన్సీ కి శనివారం 21/06/2025 సాయంత్రం నాలుగు గంటల లోపు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కు తమ దరఖాస్తు లను అందజేయవలసిందిగా పత్రికా ప్రకటనలో మండల విద్యాశాఖ అధికారి బొబ్బిళ్ళ రామ్మోహన్ రావు తెలియజేశారు.

# కలెక్టర్ గారిని సన్మానించిన గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల (డి సి ఒ)మరియు సిబ్బంది

**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:**

జిల్లా కేంద్రంలో ని కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ యందు గురువారం రోజున అదిలాబాద్ జిల్లా కలెక్టర్ గౌరవ శ్రీ రాజర్షి షా గారిని ఉత్తమ పరిపాలన దక్షతకు గానూ జాతీయ అవార్డును గౌరవ శ్రీ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారి చేతులమీదుగా అవార్డు అందుకున్న శుభ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల (డి సి ఒ) అనిల్ కాంబ్లెమరియు పాఠశాల,కళాశాల సిబ్బంది సురేష్, యోగేష్ దీక్షిత్,గిరి,సతీష్,శ్రీలత, చందన,నిషత్,మరియు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది,తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

## కాంగ్రెస్ పార్టీ దేశ సమైక్యత కోసం పనిచేస్తుంది

**సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి**

భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద వద్ద యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు జావేద్ బేగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్యఅతిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధి సామాజిక న్యాయం కోసం పాటుపడే నాయకులని, కాంగ్రెస్ పార్టీ లో బడుగు బలహీన వర్గాలకు మైనార్టీలకు రాహుల్ గాంధీ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా భారత్ జోడో యాత్ర చేపట్టారని ఆయన అన్నారు . కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను మతాలు వారిగా కులాల వారిగా విభజించి పరిపాలిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజల ఐకమత్యం కోసం పాటుపడుతుందని, దేశ సమగ్రతను కాపాడడానికి సెక్యులర్ విధానాన్ని అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆంజద్ అలి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మాజి కౌన్సిలర్ పోలగాని బాలు గౌడ్ , జాఫర్ బేగ్, సమీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత ఎర్రుపాలెం:**

కాంగ్రెస్ అగ్రనేత లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ 54వ జన్మదిన వేడుకలను గురువారం ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎర్రుపాలెం కాంగ్రెస్ మండల అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో తొలుత కేక్ కట్ చేసి తమ అభిమాన నేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ త్యాగాలతో కూడుకున్న కుటుంబం నుంచి వచ్చిన మహనీయుల వంశ అంకూరమని, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన త్యాగదనుల వంశంలో పుట్టిన మహనీయుడు రాహుల్ గాంధీ అని కొనియాడా. అనంతరం స్వీట్లు పంచి, టపాసులు కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జిలు, మార్కెట్ డైరెక్టర్లు, ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు, వివిధ హెూదాలో ఉన్న పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు

**రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా స్కూల్ పిల్లలకు బుక్కులు పంపిణీ చేసిన మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్**

**అక్షర విజేత మహేశ్వరం**



నవతరం కోరుతున్న నాయకత్వం,, 140 కోట్ల ప్రజల నమ్మకం,, సమైక్య భారత స్వాప్నికుడు.. రాహుల్ గాంధీ,కి జన్మదిన శుభాకాంక్షలు..
మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్, మహేశ్వరం గ్రామం లో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల రాహుల్ గాంధీ,కి జన్మదిన సందర్భంగా స్కూల్లో చిన్న పిల్లలకు బుక్కులు పంపిణీ ఇవ్వడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలోమహేశ్వరం మండలం ఎస్టీసీఎల్ మాజీ రాజు నాయక్,పాండు నాయక్,మహేశ్వరం మండలం సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్, స్కూల్ హెడ్మాస్టర్ మరియు స్కూల్ టీచర్లుపాల్గొనరు,

## స్థానిక ఎన్నికల ఓట్ల కోసమే రైతు భరోసా!

**కెసిఆర్ పాలనలో నాట్లప్పుడు!**
**కాంగ్రెస్ పాలనలో ఓట్లప్పుడు రైతుబంధు.!!**
**మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్.!!!**

**అక్షర విజేత ,శివంపేట.**



శివంపేటమండల కేంద్రంలో
మెదక్ జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సమస్యలు ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మభ్యపెట్టి రైతులకు అరకోర రైతు భరోసా వేయడం జరుగుతుంది అని ప్రోటోకాల్ లేకుండానే ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు ముగ్గులు కాంగ్రెస్ కార్యకర్తలు మాత్రమే పాల్గొని రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతున్నారు అని అలాగే ఇందిరమ్మ ఇల్లు 60 గజాలకు మించకుండా తగ్గకుండా , గోడల పైనే స్లాప్ వేయాలని నియమ నిబంధనలు పెట్టి పేద ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తున్నారు. ఎలక్షన్ సమయంలో 420 హామీలు ఆరు గ్యారెంటీలు చెప్పడం జరిగింది, కానీ ఏ ఒక్క పథకాలు హామీలు గ్యారెంటీ ఇవ్వడం లేదు. వృద్ధులకు 4000 వికలాంగులకు 6000 ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం 2500 , యువ మహిళకు స్కూటీలు ఇస్తానని చెప్పి మోసం చేశారు అనిఈ పథకాలు తుంగల తోకడం ఈ పథకాల గురించి మాట్లాడకపోవడం చాలా బాధాకరంగా ఉంది అని అన్నారు.

విద్యార్థులకు గురుకులాల్లో స్కూళ్లలో ప్రారంభమై వారం రోజులైనా ఇప్పటివరకు సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు కారంతో తింటున్న పరిస్థితి వచ్చింది.

తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గ్యారంటీలను గుర్తుపెట్టుకుని స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ అన్నారు.

# ప్రభుత్వ ద్వారా స్థలాలు ఇప్పిస్తానంటూ డబ్బులు తీసుకొని ప్రజలను మోసం చేసిన వ్యక్తి అరెస్ట్

**అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**
**పద్దుల సంఖ్యలో బాధితులు**
**ఒక్కొక్కరి వద్ద లక్షన్నర తీసుకున్న నిందితుడు**
**ఇప్పటివరకు ఇతనిపై 7 కేసులు నమోదు**
**ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి బైంసా వద్ద నిందితుని అరెస్ట్.**
**నిందితడు బాధ్యతాయుతంగా కోర్టు నందు విధులు నిర్వర్తించే టైపిస్ట్ షాకీర్**



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-**

ప్రభుత్వం ద్వారా ఇళ్ల స్థలాలు ఇప్పిస్తానంటూ ప్రజల వద్ద డబ్బులు తీసుకొని మోసం చేసిన వ్యక్తి నిందితుడి అరెస్టు చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి పాత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించారు మహమ్మద్ తాజుద్దీన్ షాకీర్ ఖానాపూర్ నిర్మల్ జిల్లా కోర్టు నందు టైపిస్టు గా విధులు నిర్వర్తిస్తున్న వ్యక్తి. ఆదిలాబాద్ పట్టణంలో పదుల సంఖ్యలో బాధితులు ఒక్కొక్కరి వద్ద లక్షన్నర రూపాయలు తీసుకొని ప్రభుత్వ స్థలాలను పేరుతో సర్వేనెంబర్ 29/1లో ఇందిరమ్మ కాలనీ ఖానాపూర్ శివారు నందు ఖాళీ ప్రదేశాలను చూపించి జిరాక్స్ నకిలీ పత్రాలను వారికి అందజేసి మోసం చేసిన సందర్భంలో ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయబడిందని డిఎస్పి తెలిపారు ఇతనిని ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ ద్వారా ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి బైంసా వద్ద అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు ఇతను పై గతంలో కూడా ఏడు కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు ఈ వ్యక్తి గతంలో సర్వేనెంబర్ 170 ప్రజలకు నకిలీ పత్రాలు చూపించి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తాను అని చెప్పి మోసం చేసిన కేసులు నమోదు అయి ఉన్నాయని విషయాన్ని తెలిపారు ప్రజలు గుడ్డిగా మోసగాళ్ల చేతిలో మోసపోకుండా ఉండాలని తెలిపారు బాధితులు ఎక్కువ సంఖ్యలో ఉన్నందున ఇంకా తెలియని వారు ఇతని ద్వారా మోసపోయిన వారు జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని తెలిపారు

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత ,రాయికల్**

రాయికల్ పట్టణములోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడైన రాహుల్గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా రాయికల్ మండల,పట్టణ కాంగ్రెస్ నాయకులు కేకును కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి మార్గదర్శనం చేయగలిన యువ తేజం రాహుల్ గాంధీ అని, దేశ స్వతంత్ర అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం రక్షణ రంగంలో భారత్ ను ఒక అజేయశక్తిగానిలిపిందన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం యువతను నిరాశకు గురిచేస్తోందని ఆరోపించారు. నిరుద్యోగ సమస్యను గుర్తిచడంలో కేంద్రం ప్రభుత్వం విఫలమైందన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు ఎం ఎం. రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,హనుమాన్ ఆలయ చైర్మన్ డి.గంగాధర్, యూత్ కాంగ్రెస్ మండల,పట్టణ అధ్యక్షులు జలంధర్ రెడ్డి,బత్తిని నాగరాజు,నాయకులు ఏ.భూమారెడ్డి,కే.మహిపాల్ రెడ్డి,బి.నర్సయ్య, భూమయ్య,వాసం దిలీప్,ఆదిరెడ్డి,నరేష్,అశోక్,మోబిన్, రమేష్, రాకేష్ నాయక్,తలారి రాజేష్, రాజీవ్,జక్కుల సాగర్,రాజేష్,నరసింహారెడ్డి,ఆనంద్,పాసం భూమయ్య,పల్లికొండ రమేష్,కాటి పెల్లి రాజశేఖర్, రాజేందర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతలకు బోనాలు



**అక్షరవిజేత, రాయికల్:**

రాయికల్ మండల కేంద్రంలో గ్రామ దేవతలకు ఘనంగా బోనాలు సమర్పించారు.
రాయికల్ పట్టణంలోని కుమ్మర శాలివాహన సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం రోజున శాలివాహన కుమ్మరి కుల సంఘ ఆధ్వర్యంలో దేవీ దేవతలకు బోనాలను డప్పు చప్పుళ్లతో మంగళ వాయిద్యాలతో తరలి వెళ్లి గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలను సమర్పించుకున్నారు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని, పాడి,పంటలు సుభిక్షంగా ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ దేవతలను వేడుకున్నారు. ఇలా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన కుమ్మరి కుల సంఘము అధ్యక్షులు కొత్తపెల్లి గంగారాం, ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్, కోశాధికారి కొత్తపల్లి గంగాధర్, సంయుక్త కార్యదర్శి తుంపేట రాజు, సంఘ సభ్యులు గంగాధరి రాజేశం, గంగాధరి నందు, కుల సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, గణపురం:**

గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, యువజన నాయకుడు రాహుల్ గాంధీ 55వ జన్మదిన వేడుకలు గణపురం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. గణపురం మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రాహుల్ గాంధీకి 55వ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ కేకులు కట్ చేసి పండ్ల పంపిణీ తో సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కటుకూరి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, దూడపాక దుర్గయ్య, గణపురం మాజీ సర్పంచ్ నారా గాని దేవేందర్ ,గాంధీనగర్ కాంగ్రెస్ నాయకులు భువన సుందర్, శ్రీను, గణపురం గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, జిల్లా యూత్ నాయకులు పోశాల మహేష్, రేపూరి లక్ష్మారెడ్డి,గ్రామ కమిటీ ఉపాధ్యక్షు లు పసునూటి శంకర్, మామిండ్ల మల్లేష్, ఎస్కే జానీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనిఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బైక్ యాక్సిడెంట్ గాయపడిన బాధితులకు ఆర్థిక సహాయం



**అక్షర విజేత ,గణపురం:**

గణపురం మండలం మైలారం గ్రామంలోని నిరుపేదకుటుంబానికి చెందిన దసరాపు భద్రయ్య కు,ముత్యాల సంపత్ కు ఇటీవల బైక్ ఆక్సిడెంట్ కావడం జరిగింది. దీనితో వారికి తలకు తీవ్రమైన గాయం అవ్వడంతో హైదరాబాదులోని హాస్పిటల్ తీసుకువెళ్లడం జరిగింది. గాయపడిన వారు నిరుపేద కుటుంబానికి చెందడంతో వారి కుటుంబం దాతల సహకారం కోరగా విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి గాయపడిన బాధితులఇంటికి వెళ్లి వారి కుటుంబాన్నికి మనోధైర్యం కల్పించి వారి వైద్యానికి 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటారని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జ్ ఆకుల ప్రతాప్,మొర్రి గణేష్ ,ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

**అక్షర విజేత: చిగురుమామిడి:**



విద్యార్థులు ఒక లక్ష్యం నిర్ధారించుకొని లక్ష్యసాధన కొరకు కష్టపడి చదివి తన లక్ష్యాన్ని సాధించుకోవాలని గాగిరెడ్డిపల్లె పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోల రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం బడిబాట ముగింపు సందర్భంగా కరీంనగర్ కు చెందిన ఆనంద్ స్వీట్ హౌస్ వారు 10,000 రూ విలువచేసే లాంగ్ నోట్ బుక్స్, తెలుగు, హిందీ,ఆంగ్లము, గణితముల చూచివ్రాత కాపీలు, ప్రాజెక్టు వర్క్ బుక్స్ విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుల వల్ల జ్ఞానం, సంస్కారం, మంచి నడవడి నిజాయితీ వస్తుందని అన్నారు. విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుంటూ లక్ష లక్ష్యం దిశగా పయనించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రారెడ్డి ఉపాధ్యాయులు నర్సింహ స్వామి, అనురాధ,అనిత కుమారి, ప్రేమలత ,రవీందర్ అంగన్వాడీ టీచర్ పద్మ పాల్గొన్నారు.

## ముదిమాణిక్యంలో భూభారతి రెవెన్యూ సదస్సు



**అక్షర విజేత:చిగురుమామిడి:**

కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామంలో గురువారం తహసిల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చాలా ఏళ్లుగా భూ సమస్యలు పరిష్కారానికి నోచుకోక రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయారని,భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టం 2025ను తీసుకువచ్చిందని భూ సమస్యలు ఉన్న రైతులు సద్వినియోగం చేసుకోవాలని తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.రైతులకు ఎలాంటి భూ సమస్యలు ఉన్న రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకోవాలని,దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని, రెవెన్యూ సదస్సుల అనంతరం మీ సేవల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తహసిల్దార్ సూచించారు. భూభారతి రెవెన్యూ సదస్సులు అనంతరం రైతులు ఇచ్చిన దరఖాస్తులను రెవెన్యూ బృందం సహకారంతో పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూతుబుద్దీన్,ఆర్ఐలు అరుణ్ కుమార్,తారా దేవి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

printed , published and owned by DR.B.ANILKUMAR, @ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO:2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079, cell :7702866885 ,vijethatelugudaily@gmail.com

# జర్నలిస్టు పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ

**సర్క్యులర్లు జారీ చేసిన జిల్లా విద్యాశాఖ.ఇంటర్ విద్యాశాఖ అధికారులు.**
**టి యు డబ్ల్యు జే (టీజేఎఫ్) కృషితో జర్నలిస్టు పిల్లలకు లబ్ధి**

అక్షర విజేత ఖమ్మం:-

ఖమ్మం జిల్లాలోని జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు లు విద్యాశాఖ అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు స్పందించారు. 2025- 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్, ఎయిడెడ్ విద్య సంస్థలలో నర్సరీ నుంచి పదవ తరగతి వరకు, అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న జర్నలిస్టు పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పిస్తూ డి ఈ ఓ సామినేని సత్యనారాయణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కే రవిబాబు సర్క్యులర్ ను జారీ చేశారు. తక్షణమే అన్ని ప్రైవేటు విద్యాసంస్థలు తమ ఆదేశాలను అమలు చేయాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు సర్కులర్ కాపీలను పంపించారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రయోజనం చేకూరే విధంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తక్షణమే స్పందించిన జిల్లా విద్యాశాఖ, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు జారీ చేసిన ఫీజు రాయితీ సర్క్యులర్ కాపీలను ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబుకు అందజేశారు. జిల్లాలోని జర్నలిస్టు మిత్రులు సర్కులర్ కాపీలను ఆయా విద్యాసంస్థల యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి ఫీజు



రాయితీని పొందాలని టి యు డబ్ల్యు జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ యూనియన్ చేసిన విజ్ఞప్తి మేరకు స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారులకు జిల్లా కమిటీ కృతజ్ఞతలు తెలియజేసింది.

**జర్నలిస్టులు ఫీజు రాయితీని సద్వినియోగం చేసుకోవాలి-**

జిల్లాలోని పలు ప్రైవేట్ విద్య సంస్థలు ఫీజు రాయితీ సర్కులర్ ఆదేశాలను అమలుపరుస్తున్నందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు. జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంకా అమలు చేయని విద్యాసంస్థలు ఏమైనా ఉంటే తక్షణమే స్పందించి ఫీజు రాయితీ కల్పించాలని టీయూడబ్ల్యూజే టి జె ఎఫ్ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.

# పార్టీ కార్యకర్తలే అసలైన బలం కంటోన్మెంట్‌లో కాంగ్రెస్ ఆత్మస్థైర్య సభ



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

కంటోన్మెంట్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో పార్టీ 'ఏ' బ్లాక్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు అనిల్ కుమార్ యాదవ్ మరియు టిపిసిసీ జిల్లా పరిశీలకులు రాచమల్ల సిద్దేశ్వర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పార్టీని బలోపేతం చేయడానికి నేతలు కార్యకర్తలకు పలుసూచనలు చేశారు. పార్టీ జెండా మోసిన కార్యకర్తలను, పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలను పార్టీ ఎప్పటికి మర్చిపోదని వారికి తగిన రీతిలో న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఎంపి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్ లో కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మొత్తానికి వెలుగునిస్తుంది అన్నారు. ఎమ్మెల్యే శ్రీగణేష్ ను ఆదర్శంగా తీసుకొని కంటోన్మెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ మొత్తం హైదరాబాద్ లో బలోపేతం అవుతుంది అన్నారు. ప్రస్తుత కాలంలో ప్రజలకు సేవ చేయడంలో పాటు, చేసిన మేలు ప్రజల్లోకి తీసుకువెళ్లడం కూడా ముఖ్యమని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను, ప్రజలకు చేస్తున్న మేలుకు ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రచారం చేయాలని క్యాడర్ కు పిలుపునిచ్చారు.

# మహిళా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు**
**మహిళా పక్షపాతి కాంగ్రెస్**
**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య.**

అక్షర విజేత ఖమ్మం:-

మహిళల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు తెలిపారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వం మహిళల పట్ల చిన్నచూపు చూసేదని కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తోడ్పాటు నిస్తుందని అన్నారు. ఆనాది నుండి కాంగ్రెస్ మహిళా సంక్షేమానికే ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. అనంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంతో లో మహిళలు ధైర్యంగా ఆత్మగౌరవంతో బతకవచ్చని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో మహిళలపై ఎన్నో దాడులు అవమానాలు చూసామని అన్నారు. మహిళా పేరు మీదనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నది ఏకైక కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. అనంతరం రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి, జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించినారు, అదే విధంగా ఖమ్మం నగరంలో మహిళా




కాంగ్రెస్ కార్యకర్త గుంటి భవాని ఇంటి దగ్గర సన్న బియ్యంతో అన్నం వండి తిన్నారు.

ఈ కార్యక్రమంలో వీరితోపాటు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దుంపా రూప, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాను, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శి కుమారి, కొత్తగూడెం భద్రాద్రి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న , దామా స్వరూప,బిక్కసాని స్వరూప, దేవత్ దివ్య, కొత్తపల్లి పుష్ప, ఊరుకొండ చంద్రిక,అన్నపూర్ణ, కె సుగుణ, సుగుణ, ప్రతిభారెడ్డి, లక్ష్మీ, నీలవేణి, రమాదేవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ మరియు యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు లోక్ సభ ఫ్లోర్ లీడర్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి గురువారం ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు పెన్నుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు దొంగ ఆనంద రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తని శ్రీనివాస్ గౌడ్ మల్లేశ్వరి,వెలుమా లక్ష్మారెడ్డి,దారం ఆది రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారపు తిరుపతి,మేక లక్ష్మణ్,దిండు ప్రవీణ్,కంచర లక్ష్మణాచారి,ఎండి ఇమామ్,కోరపు వెంకటేష్, నాగులపేట సంజీవ్,వీరబత్తిని ప్రసాద్,నల్ల తిరుపతిరెడ్డి,కటకం వినయ్,ప్రతాప్,బాబు, మల్లయ్య,నక్కా అనిల్,కంటే అరుణ్,నరసింహారెడ్డి, పొన్నం మల్లేశం,రామాంజనేయులు,కట్టుకూరి ప్రశాంత్,హరినాథ్, శంకర్ గౌడ్,రామగిరి మురళి,గుర్రం వెంకన్న,భోగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యాదవులకు మున్నూరు కాపులకు ఎంబీసీలకు మంత్రి పదవులు ఇవ్వకుంటే కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతాం

**తెలంగాణ బిసి జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి రాజారాం యాదవ్ హెచ్చరిక.**

అక్షర విజేత ఖమ్మం:




ఖమ్మం లో జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు బీసీల రిజర్వేషన్లు , మంత్రి పదవుల కేటాయింపు అనే అంశంపై తెలంగాణ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుమ్మా రోశయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో తెలంగాణ రాష్ట్ర బీసీ జన సభ అధ్యక్షులు డి రాజారాం యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్లో కాంగ్రెస్ పార్టీకి యూపీఏ 1 యూపీఏ 2 ప్రభుత్వం నిలబడే విధంగా సోనియా గాంధీ కి సహకరించి నిలబెట్టిన యాదవ జాతి అగ్రనేతలు ములాయం సింగ్ యాదవ్ , లల్లు ప్రసాద్ యాదవ్ గార్లు సపోర్ట్ వల్లనే కాంగ్రెస్ పార్టీ 10 సంవత్సరాలు దేశంలో అధికారం చేపట్టిందని అలాంటి యాదవ జాతిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యంగా చూడడం యాదవులకు వెన్నుపోటు రాజకీయమే అని , రాహుల్ గాంధీ ఆదేశాలు పాటిస్తానన్న రేవంత్ రెడ్డి యాదవ జాతికి మంత్రి పదవి పోవటం రాహుల్ గాంధీ గౌరవాన్ని పోగొట్టినట్టేనని , యాదవ జాతి తో పాటు కాంగ్రెస్ పార్టీకి మొదటి నుండి వెన్నుదన్నుగా ఉన్న మున్నూరు కాపు కులానికి కూడా ఒక మంత్రి పదవి ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని , బీసీ కులాల్లో నోరు లేని ఎంబీసీ కులాలకు ప్రాతినిధ్యం ఉండేలాగా ఒక మంత్రి పదవి ఎంబీసీలకు కూడా కేటాయించాలని రానున్న క్యాబినెట్ విస్తరణలో ఈ మూడు కులాలతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు . లేనిచో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని ఈనెల 30వ తేదీన యాదవ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఇంద్ర పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నామని ఈ ధర్నాలో అధిక సంఖ్యలో యాదవులందరూ పాల్గొని జయప్రదం చేయాలని తెలియజేశారు . ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం యాదవ్ , ఎస్బిఐటి విద్యాసంస్థల చైర్మన్ ఆర్ జె సి కృష్ణ , గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి అమరగాని వెంకన్న గౌడ్ , తెలంగాణ యాదవ్ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబోయిన గోవిందరావు యాదవ్ , యాదవ జేఏసీ రాష్ట్ర నాయకులు గోవర్ధన్ యాదవ్ , తెలంగాణ యాదవ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షుడు మేకల కృష్ణ యాదవ్ , ఉస్మానియా జె.ఏ.సి నాయకులు మధు యాదవ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్ , మహిళా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్ , యూత్ అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్ , రాష్ట్ర నాయకులు జంగా సత్యనారాయణ యాదవ్ , ఉపాధ్యక్షులు మీగడ రామారావు యాదవ్ , బీసీ జేఏసీ నాయకులు పెరుగు వెంకటరమణ యాదవ్ , పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక కన్వీనర్ పోడకంటి రాంబాబు , జిల్లా యాదవ సంఘం నాయకులు ధనియాకుల వీరస్వామి యాదవ్ , సారిక రాము యాదవ్ , జడల వెంకటేశ్వర్లు యాదవ్ , దాసరి వెంకన్న యాదవ్ , భారీ రమేష్ యాదవ్, తెల్ల గొర్ల లింగస్వామి యాదవ్ , నూకల మల్లయ్య యాదవ్ , జంగాల రఘురాం యాదవ్ , మొర్రిమేకల అమరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:



నగరంలోని నాల్కల్ రోడ్ లో గల మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో యువజన కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిజామాబాద్ రూరల్ నియోజవర్గం ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూంపల్లి మహేందర్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నగరంలోని నాల్కల్ రోడ్ లో గల మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ తరపున రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, రాబోయే తరానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కిరణ్ అనుపాల్ , నిజామాబాద్ జనరల్ సెక్రెటరీ ఆకాశ్ రెడ్డి, రూరల్ ఉపాధ్యక్షులు మోతే నవీన్ రెడ్డి ,ఎండి ఇర్ఫాన్, సొప్పరి వినోద్ ,రూరల్ జనరల్ సెక్రెటరీ పురుషోత్తం,నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఉపాధ్యక్షులు తూర్పు రాజేష్, నడుకూడ వెంకటేష్, సతీష్ రెడ్డి, దమా సుమన్, కల్పోల్ వంశీ, మైలారం మధు, మొట్టల రాము, జీవన్ నాయక్, చౌకీ వెంకటేష్, రోహిత్ గౌడ్, కేతవత్ తిరుపతి, రవి నాయక్, సంజీవ్, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# విరిగిన స్తంభం మొదలుభాగం పొంచి ఉన్న విద్యుత్ ప్రమాదం

**విద్యుత్ ఎడికి బీఎస్పీ పార్టీ వినతి పత్రం.**

అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-

బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ కమిటీ ఆధ్వర్యంలో బంగరిగళ్ళ మహేందర్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కోశాధికారి అధ్యక్షతన ఇబ్రహీంపట్నం విద్యుత్ అధికారి ఏడి సీతారాంకి వినతి పత్రము ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ కొంగరకలాన్ కలెక్టరేట్ కార్యాలయం ఎదురు రోడ్డు మార్గంలో పాక్స్ కన్ కంపెనీ వెళ్లే దారిలో విద్యుత్ సరఫరా ఎలక్ట్రికల్ పోల్ (స్తంభం) మొదలు భాగం విరిగి ఉన్నది. ఫాక్స్ కాన్ కంపెనీలో పనిచేసే ఉద్యోగస్తులు ఉద్యోగరీత్యా బస్సులు, కారులు, బైక్ లు వివిధ వాహనాలలో ప్రజలు ప్రయాణిస్తుంటారు. ఇదురు గాలులు, వర్షాలు స్తంభవిస్తే విద్యుత్ పోల్ విరిగి పోయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది. కాబట్టి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ప్రజా శ్రేయస్సు దృష్ట్యా వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకొని విద్యుత్ సరఫరా కొత్త పోల్ (స్తంభం) వేయగలరని కోరుచున్నము అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు మంద రాజు, ఉపాధ్యక్షులు చెరుకూరి కర్ణాకర్, మాచర్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కుకునూరుపల్లి మండల బిజెపి నూతన కమిటీ నియామకం

**బిజెపి మండల అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి**

అక్షర విజేత గజ్వేల్:



భారతీయ జనతా పార్టీ

అనుముల సంపత్ రెడ్డి.

+91 93999 69652

| S.No | Designation | Name | Mobile No. |
|---|---|---|---|
| 1 | President | Anumula Sampath Reddy | 9399969652 |
| 2 | Vice President-1 | Dasari Swamy | 8978673462 |
| 3 | Vice President-2 | Manda Raju | 9908634644 |
| 4 | Vice President-3 | Gattu Anil | 8977880115 |
| 5 | Vice President-4 | Sunnam Ashok | 7702691995 |
| 6 | General Secretary-1 | Bonala Raju | 8340858517 |
| 7 | General Secretary-2 | Reddamaina Nagaraju | 9989090023 |
| 8 | Secretary-1 | Gurrala Swamy | 8978426798 |
| 9 | Secretary-2 | Donthi Sathaiah | 9951147632 |
| 10 | Secretary-3 | Battu Pream Chander Reddy | 9849501464 |
| 11 | Secretary-4 | Ragam Ramesh Yadav | 8925801264 |
| 12 | Treasurer | Mallipeddi Ramesh | 9912155569 |

బిజెపి రాష్ట్ర శాఖ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ ల ఆదేశాల మేరకు కుకునూరుపల్లి మండల కమిటీనీ గురువారం రోజు నియమించినట్లు కుకునూరుపల్లి మండల బీజేపీ అధ్యక్షులు అనుముల సంపత్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా అనుముల సంపత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేయాలని,నియమ నిబంధనలు పాటించాలని,రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్ లో మండలంలోని మెజార్టీ స్థానాల్లో గెలిచే విధంగా ప్రతి కార్యకర్త క్రమ శిక్షణతో పనిచేయాలని అన్నారు. కుకునూరుపల్లి మండల బిజెపి ఉపాధ్యక్షులుగా దాసరి స్వామి,మందరాజు,గట్టు అనిల్,సున్నం అశోక్,ప్రధాన కార్యదర్శులుగా బోనాల రాజు,రెడ్డమైన నాగరాజు,సెక్రటరీలుగా గుర్రాల స్వామి దొంతి సత్తయ్య,బట్టు ప్రేమ్ చందర్ రెడ్డి,రాగం రమేష్ యాదవ్,ట్రెజరీగా మలిపెద్ది రమేష్ మరియు 30మంది కమిటీ సభ్యులు కమిటీని ఏర్పాటు చేస్తున్నామని చెప్పడం జరిగింది,ఈ కమిటీ తక్షణమే అమలుకు వస్తుందని ఒక ప్రకటనలో తెలిపారు.

# మోండా డివిజన్‌లో రూ.11 లక్షలతో సివరేజ్ పైప్‌లైన్ పనులకు ఎమ్మెల్యే శ్రీగణేష్ శంకుస్థాపన

అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:



మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్ , గురుద్వారా వెనుక 11 లక్షల రూపాయల రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్న సివరేజ్ పైప్‌లైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే శ్రీగణేష్ ప్రారంభించారు. గత ఏడెనిమిది ఏళ్లుగా కాలనీలో సరైన సివరేజ్ సదుపాయం లేక ఇక్కడ ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు కొత్తగా పైప్ లైన్ ఏర్పాటు వలన సమస్య తీరుపోతుందని, వర్షాలు పడుతున్న నేపథ్యంలో పనులు వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, కాంగ్రెస్ నాయకులు బద్రీ యాదవ్, సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.